


ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
16-4-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 218

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# ఇక నామినేటెడ్ సందడి!



పదవుల భర్తీపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి

సీఎం రేవంత్ తో మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్

త్వరలో అధికారిక ఉత్తర్వులు

**హైదరాబాద్, ప్రభాత సూర్య** :తెలంగాణలో నామినేటెడ్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందా? ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుందా? వీలైనంత త్వరగా పదవుల పంపకాలు పూర్తి చేయాలని భావిస్తోందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. బుధవారం సాయంత్రం సీఎం రేవంత్ రెడ్డితో పార్టీ కీలక నేతలు మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. నామినేటెడ్ పోస్టుల ఎంపికపైనే ఈ సమావేశం జరిగినట్లు తెలుస్తోంది. దీంతో ఆశావహుల్లో



2లో

# రాహుల్ కేరళ నుంచి ఎందుకు పోటీ చేశారు

యూపి నుంచి రాజ్యసభ దక్కడం గౌరవమే

డబ్బుల మూటలతో రేవంత్ రాజకీయం

మహిళా రిజర్వేషన్లపై విమర్శలు తగవు

రేవంత్ వ్యాఖ్యలపై బిజెపి ఎంపి లక్ష్మణ్ ఆగ్రహం



# బిజెపికి కొత్త తలనొప్పి!

ముస్సిపల్ ఎన్నికల్లో పార్టీ ఫండ్ పక్కదారి

హై కమాండ్ సమగ్ర దర్యాప్తు

సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం

తెలంగాణ బిజెపికి కొత్త తలనొప్పులు ప్రారంభం అయ్యాయి. ముస్సిపల్ ఎన్నికల నిధుల గోల్ మాల్ వ్యవహారం ఆ పార్టీని కలవరపెడుతోంది. ఎన్నికల నిర్వహణ కోసం కేంద్ర పార్టీ నుంచి భారీగా నిధులు పంపినట్లు సమాచారం. అయితే ఈ నిధులు క్షేత్రస్థాయిలో అభ్యర్థులకు చేరకుండా భారీగా మధ్యలోనే గోల్ మాల్ అయ్యా యంటూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తోంది.

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** చాలామంది అభ్యర్థులకు అందాల్సిన ఆర్థిక సాయం విషయంలో కొందరు కీలక నేతలు చేతివాటం ప్రదర్శించారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. పార్టీ శ్రేణుల్లో కూడా అసహనం తెప్పిస్తున్నాయి.

**అభ్యర్థులకు చేరని డబ్బు**

రెండు నెలల కిందట తెలంగాణలో ముస్సిపల్ ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. అయితే ఆ సమయంలో బిజెపి అభ్యర్థులు అన్నిచోట్ల పోటీ చేశారు.

2లో

# నేటినుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

మహిళా బిల్లు, డీలిమిటేషన్‌పై చర్చ

ప్రభుత్వ తీరుపై విపక్షాల అసహనం

వాడీవేడీగా సాగనున్న సమావేశాలు



**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** పార్లమెంట్ మరో చారిత్రక నిర్ణయానికి వేదిక కాబోతున్నది. మహిళాబిల్లు, డీ లిమిటేషన్ బిల్లు ఆమోదం కోసం ఉభయ సభలు గురువారం నుంచి మూడ్రోజులు సమావేశం కాబోతున్నాయి.

# మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు


యార్డుల్లో 'జీరో బిజినెస్' అంశంపై మంత్రి ఆగ్రహం

మార్కెట్ యార్డుల్లో 'జీరో బిజినెస్' అంశంపై మం

రెండేళ్లలో మొత్తం రూ.568.50 కోట్ల వ్యయం

లైసెన్సులు కొనసాగిస్తున్న ట్రేడర్లపై కఠిన చర్యలు





# కాల్పుల విరమణ గడవు పొడిగించే ఛాన్స్ లేదు

శాశ్వతమైన ఒప్పందం వైపే మొగ్గు చూపుతున్నాం

ట్రంప్ మరోమారు కీలక వ్యాఖ్యలు

2లో



# ఎసిబికి చిక్కిన లంచగొండి ఇంజనీర్

50వేలు లంచం తీసుకుంటండగా పట్టివేత

**కరీంనగర్, ప్రభాత సూర్య** :కరీంనగర్ జిల్లాలో అవినీతి మున్సిపల్ అధికారి ఏసీబీ అధికారులకు చిక్కాడు. హుజూరాబాద్ మున్సిపల్ ఆఫీసులో పనిచేస్తున్న అసిస్టెంట్ ఇంజనీర్.. ఓ కాంట్రాక్టర్ నుంచి లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికాడు.జిల్లాలోని హుజురాబాద్

2లో

# మహిళా బిల్లుకు ఓకే డీలిమిటేషన్ బిల్లుకు నో

వ్యతిరేకంగా ఓటేస్తామన్న ఖర్గే

- కులగణన లేకుండా బిల్లు అమలు కుదరదు
- బీసీ, ఎస్సీ, ఎస్టీల వాటాను దొంగిలించడమే
- విపక్షనేత రాహుల్ గాంధీ విమర్శలు

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య** :మహిళా రిజర్వేషన్లపై కేంద్రం తీరును రాహుల్ గాంధీ తప్పుబట్టారు. కేంద్రం ప్రతిపాదిస్తున్న సవరణ కేవలం అధికారం కోసమేనని అన్నారు.



# డీలిమిటేషన్ కేవలం రాజకీయ సవరణగా మిగలొద్దు

దక్షిణాదికి ప్రాతినిధ్యం తగ్గితే ప్రజా ఉద్యమం తప్పదు

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్ హెచ్చరిక

**హైదరాబాద్, ప్రభాత సూర్య** :నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కేంద్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక జారీ చేశారు. దక్షిణాదికి ప్రాతినిధ్యం తగ్గేలా డీలిమిటేషన్ జరిగితే అది కేవలం ఒక రాజకీయ పక్రియగానో లేక చట్ట సవరణ గానో మిగిలిపోదని అన్నారు. మొత్తం దక్షిణ భారతదేశం అంతటా ఒక బలమైన ప్రజా ఉద్యమానికి దారితీస్తుందని ఆయన స్పష్టం చేశారు.



2లో



# టిడిపి కార్యనిర్వాహక అధ్యక్షుడిగా లోకేశ్

పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా కొనసాగింపు

ఇద్దరు క్షేత్రస్థాయి నేతలకు పోలిట్ బ్యూరోలో స్థానం

పార్టీ కార్యవర్గాన్ని పునర్నిర్మించిన చంద్రబాబు

2లో

# ఇక నామినేటెడ్ సందడి!

(మొదటి పేజీ తరువాయి)

సందడి ప్రారంభం అయ్యింది. ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నట్లు తెలుస్తోంది.

**జాప్యాన్ని నియంత్రించేందుకు..**

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో నామినేటెడ్ పోస్టుల భర్తీ చేపట్టారు. తరువాతే ఎందుకో ఆ విషయంలో జాప్యం జరుగుతూ వస్తోంది. మిగతా పోస్టులపై చాలామంది ఆశావహులు ఆశలు పెట్టుకున్నారు. మరోవైపు చూస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడేళ్లు సమీపిస్తుంది. దీంతో మిగతా పోస్టులు భర్తీ చేయాలన్న డిమాండ్ పెరుగుతూ వచ్చింది. అయితే ఎప్పటికప్పుడు జాప్యం జరుగుతూ రావడంతో పార్టీలో అసంతృప్తి పెరుగుతోంది. పార్టీ కోసం కష్టపడి పని చేస్తే తమను పట్టించుకునే వారు లేరని చాలామంది బాహటంగానే వ్యాఖ్యానించిన పరిస్థితి ఉంది. ఈ క్రమంలో హై కమాండ్ కు ఫిర్యాదులు వెళ్లడంతో వీలైనంత త్వరగా పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర నాయకత్వానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది.



కాంగ్రెస్ కమిటీల కూర్పు..

ఒక్క నామినేటెడ్ పోస్టుల భర్తీ మాత్రమే కాదు... టిపిసిసి కమిటీ కూర్పు పై కూడా సీఎం రేవంత్ రెడ్డితో కీలక నేతలు చర్చించినట్లు సమాచారం. కాంగ్రెస్ కమిటీలతోపాటు నామినేటెడ్ పదవుల భర్తీ ఒకేసారి జరగాలని వారు ఒక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. జిల్లాస్థాయి కమిటీల భర్తీపై కూడా తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఇప్పటికే జిల్లా స్థాయి పోస్టుల జాబితాను అధిష్టానం సిద్ధం చేసింది. కేవలం అర్హత, కష్టపడే తత్వం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. గ్రూపు రాజకీయాలకు తావు లేకుండా కేవలం మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగుతుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**ఎన్నికల వ్యూహం..**

మరో రెండేళ్లలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల వ్యూహంలో భాగంగా పదవుల పంపకాలు చేపడతారని తెలుస్తోంది. రాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకొని పార్టీ బలోపేతం పై నేతలు చర్చించినట్లు తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో క్యాడర్ పనిచేయాలి అంటే నామినేటెడ్ పదవులను వీలైనంత త్వరగా భర్తీ చేయాలని ఒక నిర్ణయానికి వచ్చారట. ఎన్నో సంవత్సరాలుగా పార్టీ జెండా మోసిన సామాన్య కార్యకర్తలకు కూడా ఈసారి పదవులు ఇవ్వాలని భావిస్తున్నారట. వెనుకబడిన వర్గాలకు సముచిత స్థానం ఇవ్వాలని కూడా చూస్తున్నారట. పరిస్థితులు చూస్తుంటే వేసవి లోపలే నామినేటెడ్ పోస్టుల భర్తీ ఉందని స్పష్టం అవుతోంది.

## రాహుల్ కేరళ నుంచి ఎందుకు పోటీ చేశారు

**హైదరాబాద్, ప్రభాత సూర్య :**తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం తన గొంతు వినిపిస్తున్నానని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ తెలిపారు. తెలంగాణ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఏమైనా చేశారా? అని ఆయన ప్రశ్నించారు. తుపాకీ పట్టుకొని ఆయన ఎవరి పక్కన నిలుచున్నారో అందరికీ తెలుసునన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ కేరళ నుంచి ఎందుకు పోటీ చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నిలదీశారు. ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎన్నిక కావ్వడం తెలుగు వాడిగా తనకు గౌరవంగా ఉందన్నారు. తనపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో బుధవారం న్యూఢిల్లీలో ఎంపీ కె. లక్ష్మణ్ స్పందించారు. నీతులు చెబుతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. మహిళల అవకాశాలను దెబ్బ తీయడానికి కుట్ర పన్నుతున్నారంటూ విపక్షాలపై ఎంపీ లక్ష్మణ్ మండిపడ్డారు. మహిళల వాటా తగ్గించడానికి ప్రయత్నిస్తున్నారా?, ఎస్సీ, ఎస్టీ వాటా అడ్డుకోవడానికి కుట్ర పన్నుతున్నారా? అంటూ విపక్షాలకు ఆయన ప్రశ్నలు సంధించారు. సీఎం రేవంత్ రెడ్డికి ప్రజాస్వామ్యం అంటే డబ్బే అని వ్యంగ్యంగా అన్నారు. ఢిల్లీకి ఆయన డబ్బుల మూటలు మోశారని విమర్శించారు. నగదు కేంద్రంగా రాజకీయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. డబ్బున్న వాళ్ళకి ఓటు విలువ ఎక్కువ అనేలా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్య హాస్యాస్పదంగా ఉందని లక్ష్మణ్ పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు ముక్కలు చేశారని మండిపడ్డారు. జీహెచ్ఎంసీ పరిధిలో150 సీట్లను 300 సీట్లు చేశారని పేర్కొన్నారు. ఏ శాస్త్రీయ పద్ధతిలో గ్రేటర్ హైదరాబాద్‌ను విభజించారంటూ సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు. డీలిమిటేషన్ బిల్లు వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా ప్రస్తుతం ఉన్న సీట్ల నిష్పత్తికి అనుగుణంగా అవి పెరుగుతాయని ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. 543 సీట్లలో మహిళా రిజర్వేషన్లు పెంచమనడం వెనుక ఎస్సీ, ఎస్టీ మహిళలకు నష్టం చేయాలన్న కుట్ర దాగి ఉందని అభిప్రాయపడ్డారు. ప్రధాని మోదీకి పెరుగుతున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేక పోతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. అందుకే డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లుల పట్ల రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటనలు చేస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీల నేతలపై ఆయన విరుచుకు పడ్డారు. జీఎస్డీపీ ప్రకారం డీలిమిటేషన్ చేయాలన్నది కాంగ్రెస్ విధానమా? అనేది స్పష్టం చేయాలని ఆ పార్టీ నేతలను ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఓటు విలువ ధనిక, పేద అనే వ్యత్యాసం లేకుండా అందరికీ సమానంగా ఉంటుందని అభిప్రాయ పడ్డారు. జీడీపీలో మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని గుర్తు చేశారు. తెలంగాణ వ్యతిరేక ప్రతిపాదన చేస్తున్నారని వెంటనే దీనిని వెనక్కి తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి ఆయన స్పష్టం చేశారు.

## మహిళా బిల్లుకు ఓకే డీలిమిటేషన్ బిల్లుకు నో

న్యూఢిల్లీ,ఏప్రిల్15(ఆర్ఎన్ఎ): పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న మహిళా రిజర్వేషన్ల బిల్లు, డీలిమిటేషన్ బిల్లుపై కాంగ్రెస్ సంచలన నిర్ణయం తీసుకుంది. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు తెలిపిన కాంగ్రెస్.. డీలిమిటేషన్ బిల్లును మాత్రం వ్యతిరేకిస్తామని ప్రకటించింది. కాగా, దేశవ్యాప్తంగా నియోజక వర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లులకు రంగం సిద్ధమైంది. ఈ రెండు బిల్లులను ఏప్రిల్ 16 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టేందుకు కేంద్రం రెడీ అయింది. ఈ క్రమంలో పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహాలు, బిల్లులకు మద్దతు ఇవ్వాలా వద్దా అనే అంశంపై చర్చించేందుకు కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి బుధవారంఢిల్లీలోని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే నివాసంలో భేటీ అయ్యింది. దాదాపు రెండు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో కూటమి నేతలు వివిధ అంశాలపై చర్చించారు. ఈ భేటీ అనంతరం ఖర్గే మీడియాతో మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ మద్దతు ఇస్తుందని తెలిపారు. మహిళా రిజర్వేషన్లపై అనాడైనా ఇనాడైనా కాంగ్రెస్‌ది ఒకటే స్టాండ్ అని పేర్కొన్నారు. డీలిమిటేషన్ పేరుతో కేంద్ర ప్రభుత్వం చేస్తోన్న ట్రిక్కులకు వ్యతిరేకమని.. మహిళా రిజర్వేషన్లు అంటూ దొంగ దారిలో డీలిమిటేషన్ అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. డీలిమిటేషన్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని.. పార్లమెంట్‌లో ఈ బిల్లుకు వ్యతిరేకంగా

ఓటేస్తామని కాంగ్రెస్ పార్టీ వైఖరిని తెలియజేశారు. డీలిమిటేషన్‌పై ఇండియా కూటమి పార్టీలు ఏకతాటిపై ఉన్నాయని తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసమే హడావుడిగా కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లులను ప్రవేశ పెడుతోందని ఆరోపించారు. డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా పార్లమెంట్ లో సమిష్టిగా పోరాడుతామని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఇండియా కూటమి అనుకూలంగానే ఉందని.. కానీ దానిని తీసుకువచ్చే విధానంపైనే అభ్యంతరాలు ఉన్నాయని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే పేర్కొన్నారు. రిజర్వేషన్ బిల్లుకు డీలిమిటేషన్‌ను ముడిపెట్టి కేంద్రం రాజకీయ కుతంత్రాలు చేస్తోందని ఆరోపించారు.

## నేటినుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

మహిళా బిల్లును ఇప్పటికే ఆమోదించారు. 2026 జనాభా లెక్కల మేరకు సీట్లు కేటాయిస్తామని ప్రకటించారు. అయితే ఇప్పుడు 2011 జనాభా లెక్కల మేరకే దీనిని మోదించే అవకాశం కనిపిస్తోంది. ఈ క్రమంలో పార్లమెంట్ ఉభయ సభలు వాడీవేడిగా సాగే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న బిల్లు స్వరూపాన్ని విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. అందువల్ల నేటి నుంచి సాగే సమావేశాలపై ఉత్కంఠత కొరసాగుతోంది. ఉభయ సభల్లోనూ బిల్లుల ఆవశ్యకతపై ప్రధాని మోడీ మాట్లాడుతారు. ఇప్పటికే కాంగ్రెస్ తన వ్యూహం ఖరారు చేసుకుంది. తృణమూల్ సహా అనేక పార్టీలు అధికార బిజెపి తీరును తప్పుపడుతున్నాయి. ఇకపోతే దేశంలో అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన కోసం ఇప్పటివరకూ నాలుగు డీలిమిటేషన్ కమిషన్లు పని చేశాయి. ఇప్పుడు ఐదోది ఏర్పాటవుతోంది. ఇందులో రాష్ట్రాల నుంచి ఎన్నికయ్యే వారి సంఖ్యను 815గా, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 35గా పేర్కొంది. ఇందుకోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 81ని సవరించాలని నిర్ణయించింది. దీని ప్రకారం దేశంలో లోక్‌సభ స్థానాలు 54.54శాతం మేర పెరిగే అవకాశముంది. ఇప్పటి వరకూ ఆర్టికల్ 81(1) కింద రాష్ట్రాల నుంచి ఎన్నికయ్యే గరిష్ఠ లోక్‌సభ సభ్యుల సంఖ్య 530, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి ఎన్నికయ్యే వారి గరిష్ఠ సంఖ్య 20గా ఉన్నాయి. అయితే ప్రస్తుతం 543 లోక్‌సభ స్థానాలకే ఎన్నికలు జరుగుతున్నాయి. మహిళా రిజర్వేషన్లను 2029 నుంచి అమలు చేయడానికి వీలుగా 131వ రాజ్యాంగ సవరణ బిల్లు-2026ను కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తోంది. ఇందులో 2026 జనాభా లెక్కలకు ముందే నియోజకవర్గాలను పునర్విభజించడానికి వీలు కల్పిస్తూ ఆర్టికల్ 55, 81, 82, 170, 330, 332, 334ఏలకు సవరణలు ప్రతిపాదించింది. రాజ్యాంగంలో గరిష్ఠంగా 550 లోక్‌సభ స్థానాలను పేర్కొన్నా ప్రస్తుతం 543 మాత్రమే ఉన్నాయి. అంటే.. గరిష్ఠ సంఖ్యలో 98.72 నియోజకవర్గాలే ఉన్నట్లు లెక్క. ఆ నిష్పత్తి ప్రకారం చూస్తే కేంద్ర ప్రభుత్వం కొత్త స్థానాల సంఖ్యను 840దాకా ఖరారుచేసే సూచనలున్నాయి. అయితే ఇదివరకు వివిధ పార్టీల నాయకులతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చర్చలు జరిపినప్పుడు.. మొత్తం స్థానాలను గంపగుత్తగా 50శాతం పెంచుతామని చెప్పారు. ఆ ప్రకారం చూస్తే ఇప్పుడున్న 543 స్థానాలు 816కి చేరే అవకాశం ఉంటుంది. ఆర్టికల్ 81(3)లో 2026 తర్వాత ప్రచురించే తొలి జనాభా లెక్కల ఆధారంగానే లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజించాలని ఉంది.

## మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు

**హైదరాబాద్, ప్రభాత సూర్య :**తెలంగాణలో వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధి, పారదర్శకతపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ అధికారులతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధి పనుల పురోగతి, రైతులకు అందుతున్న సౌకర్యాలపై ఆయన అధికారులతో చర్చించారు. గత రెండు సంవత్సరాల్లో మొత్తం రూ.568.50 కోట్ల వ్యయంతో 630 అభివృద్ధి పనులు మంజూరు చేసినట్లు మంత్రికి అధికారులు వెల్లడించారు. ఇందులో రూ.128 కోట్లతో 113 పనులు పూర్తయ్యాయని నివేదిక సమర్పించారు. మిగిలిన పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. ప్రతి పనికి టైమ్‌లైన్ నిర్ణయించి వేగంగా ముందుకు తీసుకెళ్లాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. మార్కెట్ యార్డుల్లో 'జీరో బిజినెస్' అంశంపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాపారం చేయకుండా లైసెన్సులు కొనసాగిస్తున్న ట్రేడర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారి లైసెన్సులను రద్దు చేయాలని ఆదేశించారు. అలాంటి వారికి సహకరించే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. అభివృద్ధి పనుల పర్యవేక్షణ కోసం ప్రత్యేక డ్యాష్‌బోర్డ్ ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, పంట ఉత్పత్తుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు తుమ్మల. గడ్డిఅన్నారం మార్కెట్‌లో 'స్మార్ట్ మార్కెట్ యార్డ్' అమలు చేయాలని, డిజిటలైజేషన్ ద్వారా జీరో బిజినెస్ సమస్యను తగ్గించాలని నిర్ణయించారు. కోహెడ మార్కెట్ అభివృద్ధి పనులకు త్వరలో టెండర్లు పిలవనున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్ ఖర్చు తగ్గింపుపైనా మంత్రి దృష్టి సారించారు. మార్కెట్ యార్డుల్లో సోలార్ రూఫ్‌టాప్ ప్రాజెక్టులను వేగవంతం చేసి, జులై చివరి నాటికి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలని అన్నారు. వ్యవసాయ కొనుగోళ్ల విషయానికి వస్తే.. ఖరీఫ్ సీజన్‌లో పత్తి కొనుగోళ్లు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లకు మిర్చి అధికంగా వస్తోందని పేర్కొన్నారు. మరోవైపు ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. టార్పాలిన్లు, తేమ కొలమానాలు, డ్రైయర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. మొక్కజొన్న కొనుగోళ్లలోనూ రైతులకు పూర్తి రక్షణ కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. అలాగే రైతుల ఖాతాలకు నేరుగా చెల్లింపులు చేస్తామని స్పష్టం చేశారు. మొత్తం మీద మార్కెట్ యార్డ్‌లను ఆధునీకరించి, రైతులకు అనుకూలంగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తుమ్మల వెల్లడించారు.

## ఏసీబీకి చిక్కిన లంచగొండి ఇంజనీర్

(మొదటి పేజీ తరువాయి)

మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీర్ నుసం సుధాకర్ రెడ్డి లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు. పట్టణంలో నిర్మించిన స్టోర్మ్ డ్రైనేజీకి సంబంధించిన ఫైనల్ బిల్లు కోసం మెజర్‌మెంట్ బుక్‌లో నమోదు చేయాలని అధికారులను సంప్రదించాడు. అయితే ఏఈ సుధాకర్‌రెడ్డి రూ. 50 వేలు లంచం డిమాండ్ చేయగా బుధవారం హుజురాబాద్ ఆర్టీసీ డిపో చౌరస్తా వద్ద నగదును తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏఈపై కేసు నమోదు చేసి ,అరెస్టు చేశామని, అనంతరం కరీంనగర్ ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టామని వెల్లడించారు. వాటర్ డ్రెయిన్ పనులకు సంబంధించిన బిల్లులు మంజూరు కోసం లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే.. హుజూరాబాద్ మున్సిపల్ ఆఫీసులో అసిస్టెంట్ ఇంజనీర్ గా పనిచేస్తున్న సుధాకర్ రెడ్డి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కాడు. హుజూరాబాద్ కు చెందిన సంతోష్ కుమార్ అనే కాంట్రాక్టర్ నుంచి రూ 50వేలు లంచం తీసుకుంటుండగా అధికారులు సుధాకర్ రెడ్డిని రెడ్ హ్యాండెడ్ పట్టుకున్నారు. హుజరాబాద్ స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనులకు సంబంధించిన మెజర్‌మెంట్ బుక్ నమోదు, ఫైనల్ బిల్ ప్రాసెస్ కోసం కాంట్రాక్టర్ సంతోష్ కుమార్ ను ఏఈ సుధాకర్ రెడ్డి రూ.50వేల లంచం డిమాండ్ చేశారు. మున్సిపల్ ఆఫీసులో బాధితుడినుంచి లంచం తీసుకుంటుండగా అరెస్ట్ చేశారు. ప్రత్యేక న్యాయస్థానంలో హాజరు పరచ నున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

## బిజెపికి కొత్త తలనొప్పి!

(మొదటి పేజీ తరువాయి)

కానీ వారికి హై కమాండ్ నుంచి పంపిన నిధులు సరిగ్గా అందలేదన్న ఆరోపణలు ఉన్నాయి. దీనిపై హై కమాండ్ కు సైతం ఫిర్యాదులు వెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది. ఆర్థిక లావాదేవీల్లో జరిగిన పొరపాట్లు, నిధుల వినియోగం పై పూర్తిస్థాయి ఆడిట్ నిర్వహించడానికి హైకమాండ్ ఒక ప్రత్యేక దూతను హైదరాబాద్ పంపించినట్లు తెలుస్తోంది. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కీలక నేతలతో సమావేశమైన సదరు నేత నియోజకవర్గాల వారీగా అందిన నిధులు, ఖర్చు చేసిన వివరాలపై ఆరాధిస్తున్నట్లు సమాచారం. లెక్కల్లో తేడాలు వస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హై కమాండ్ స్పష్టమైన సంకేతాలు ఇచ్చినట్లు తెలుస్తోంది.

**విభేదాలకు తోడు..**

ప్రస్తుతం బిజెపిలో ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు ఉంది. తన వెనుక గొయ్యి తవ్వుతున్నారు అంటూ ఆ మధ్యన ఎంపి ఈటెల రాజేందర్ ఆరోపించిన సంగతి తెలిసిందే. పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు సొంత పార్టీ వారే ప్రచారం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఆయనకు కేంద్ర మంత్రి బండి సంజయ్ తో పడటం లేదు. మరోవైపు గ్రేటర్ ఎన్నికల్లో ఎంపీలకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని ఈటెల రాజేందర్ కోరుతున్నారు. బిజెపిలో జరుగుతున్న పరిణామాలను హైకమాండ్ నిశితంగా పరిశీలిస్తోంది. మొన్న ఆ మధ్యన ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యేకంగా ఎంపీలను పిలిచి మాట్లాడారు కూడా. అయినా సరే బిజెపి నేతల వైఖరిలో మార్పు రావడం లేదు. ఇప్పుడు కొత్తగా ఈ నిధుల గోల్ మాల్ వ్యవహారం పార్టీలో హీట్ పెంచుతోంది.

**కొట్టి పారేస్తున్న నేతలు..**

మరోవైపు ఈ నిధుల దుర్వినియోగానికి సంబంధించిన వార్త ఒట్టిదేనని పార్టీ కీలక నేతలు తేల్చి చెబుతున్నారు. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తున్నారు. పార్టీని దెబ్బతీసేందుకు ప్రత్యర్థులు చేస్తున్న కుట్రగా అభివర్ణిస్తున్నారు. ప్రతి పైసాకు లెక్క ఉందని వారు వాదిస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం మున్సిపల్ ఎన్నికల్లో డబ్బుల వినియోగంపై ఫిర్యాదులు ఉన్నాయి. దీనిపై స్పష్టతనివ్వాల్సిన అవసరం నాయకత్వంపై ఉంది.

## కాల్పుల విరమణ గడవు పొడిగించే ఛాన్స్ లేదు

(మొదటి పేజీ తరువాయి)

**వాషింగ్టన్, ప్రభాత సూర్య :** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో కొనసాగుతున్న కాల్పుల విరమణను పొడిగించే ఆలోచన తనకు లేదని.. శాశ్వతమైన ఒప్పందం వైపే తాము మొగ్గు చూపుతున్నామని అన్నారు. టెహ్రాన్‌తో చర్చలు కొనసాగుతున్నప్పటికీ.. కాల్పుల విరమణను పునరుద్ధరించకుండానే అవి ముగిసే అవకాశముందని తెలిపారు. చర్చలు ఏవిధంగా ముగిసినప్పటికీ ఇరాన్‌తో ఒప్పందం కుదిరితేనే అందరికీ మంచిదన్నారు. వాషింగ్టన్-టెహ్రాన్ మధ్య కాల్పుల విరమణ అంగీకారం గడువు ఈనెల 21తో ముగియనుంది. ఈ నేపథ్యంలో చర్చల ద్వారా శాశ్వత శాంతిఒప్పందం కుదుర్చుకోవాలని అమెరికా ఎదురుచూస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా రాబోయే రెండు రోజుల్లో మరోసారి ఇరాన్ అధికారులతో సమావేశమవనున్నట్లు తెలిపారు. రెండోవిడత చర్చలపై ఆశాభావం వ్యక్తం చేస్తూ..ఆ రెండు రోజులు అద్భుతంగా ఉండబోతున్నాయన్నారు. గతంలో ఇరాన్‌లో ఉన్న అతివాద శక్తులు పోయి.. ప్రస్తుతం కొత్త పాలన నెలకొందన్నారు. కొత్త పాలకుతో కలిసి పని చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

## డీలిమిటేషన్ కేవలం రాజకీయ సవరణగా మిగలొద్దు

ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని తేల్చి చెప్పారు. మూడేళ్ల క్రితం తాము తీసుకున్న దృఢమైన నిర్ణయానికే కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. తామంతా గర్వించదగ్గ భారతీయులమని, దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న అత్యుత్తమ రాష్ట్రాల ప్రతినిధులమని కేటీఆర్ పేర్కొన్నారు. జనాభా నియంత్రణతో పాటు వివిధ రంగాల్లో అద్భుత ప్రగతి సాధిస్తున్న దక్షిణ రాష్ట్రాలకు, ఈ పునర్విభజన వల్ల రాజకీయంగా అన్యాయం జరగడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలను ప్రోత్సహించాల్సింది పోయి, వాటి ప్రాతినిధ్యాన్ని తగ్గించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన విమర్శించారు.దేశంలోని అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన పార్లమెంటులో తమ ప్రజల స్వరాన్ని, ప్రతినిధిత్వాన్ని అణచివేయాలని చూస్తే తాము నిశ్శబ్దంగా చూస్తూ ఉండబోమని స్పష్టం చేశారు. దక్షిణ భారతీయుల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాలని అన్నారు. 'ఢిల్లీ పాలకులు మా మాట వినాలని, బుద్ధి ప్రబలాలని ఆశిస్తున్నాం' అంటూ సోషల్ మీడియా ఎక్స్‌లో కేటీఆర్ పోస్ట్ చేశారు.

# సంభాషణ, ప్రభావంపై గీతంలో కార్యశాల



**పటాన్చెరు, ఏప్రిల్ 15,ప్రభాత సూర్య :** పటాన్చెరు నియోజకవర్గం లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని విద్యా ఆవిష్కరణ, పురోగతి కేంద్రం (సీఏఐఏ) ఏప్రిల్ 21న ఉదయం 9.00 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు 'సంభాషణ, ప్రభావం'పై ఒకరోజు స్వీయ నైపుణ్యాల పెంపుదల కార్యశాలను నిర్వహించనుంది. సీఏఐఏకు చెందిన మోసెస్ కొటికెల ప్రకారం, విద్యా వాతావరణాలలో ఒక కీలకమైన నాయకత్వ సామర్థ్యాన్ని, అంటే, ప్రభావితం చేయగల సామర్థ్యంతో కూడిన సమర్థవంతమైన సంభాషణను బలోపేతం చేయడానికి ఈ కార్యక్రమం రూపొందించినట్టు తెలిపారు. ఈ నైపుణ్యాలు విశ్వవిద్యాలయ నాయకులకు విభిన్న భాగస్వాములను ఏకం చేయడానికి, విశ్వాసాన్ని పెంపొందించడానికి, సంస్థాగత దృక్పథాన్ని సమన్వయ చర్యలుగా మార్చడానికి వీలు కల్పిస్తాయన్నారు. సంక్లిష్టమైన విద్యా వ్యవస్థలలో మార్పును తీసుకురావడానికి, విభేదాలను పరిష్కరించడానికి, సహకారాన్ని పెంపొందించడానికి, వ్యక్తులను ప్రేరేపించడానికి కూడా ఇవి చాలా అవసరమని అభిప్రాయపడ్డారు. విశ్వవిద్యాలయం యొక్క మేధోపరమైన గుర్తింపునకు బ్రాండ్ అంబాసిడర్లుగా నాయకులు పనిచేస్తారని గుర్తిస్తూ, అధ్యాపకులు, విద్యా నాయకులు తరగతి గదులు, సమావేశాలు, సహకారాలు, విద్యార్థుల కార్యక్రమాలలో సంస్థ ప్రాతినిధ్యాన్ని మెరుగుపరచడంపై ఈ కార్యశాల దృష్టి సారిస్తుందని తెలియజేశారు. ఈ కార్యశాలలో, ఉపన్యాసాలు, ప్రజెంటేషన్లు, విద్యాసంబంధ చర్చలను మరింత ఆసక్తికంగా, ప్రభావవంతంగా మార్చే లక్ష్యంతో 'అకడమిక్ ఇంపాక్ట్ కోసం కథలు చెప్పడం' అనే అంశంపై ఒక మాస్టర్ క్లాస్ ఉంటుందన్నారు. ఇందులో పాల్గొనేవారు జాతీయ, అంతర్జాతీయ విద్యా వేదికలలో సంస్థాగత బలాలను సమర్థవంతంగా వ్యక్తీకరించడం, ప్రదర్శించడం కూడా నేర్చుకుంటారని వివరించారు. దీనికి అదనంగా, ఈ కార్యక్రమం తరగతి గదిలో భాగస్వామ్యాన్ని పెంచడానికి, విషయ నైపుణ్యానికి అతీతంగా అభ్యాస అనుభవాలను సుసంపన్నం చేయడానికి ఆచరణాత్మక వ్యూహాలను పరిచయం చేస్తుందని తెలిపారు. ఈ కార్యశాలలో కోహెన్-బ్రాడ్ ఫోర్డ్ ప్రభావ నమూనాని అనువర్తించడం ఒక కీలక అంశంగా ఉంటుందన్నారు. ఇది విద్యాసంబంధిత కార్యక్రమాలలో సమన్వయం, విశ్వసనీయతను పెంపొందించడానికి, పాల్గొనేవారికి సానుభూతి పటాలు, ప్రభావ విలువలను అర్థం చేసుకోవడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సంస్థాగత సందర్భాలకు అనుగుణంగా చర్చలు, వాస్తవ జీవిత దృశ్యాలు, ఆత్మపరిశీలన వ్యాయామాలను మిళితం చేస్తూ, అత్యంత ముఖాముఖిగా ఉంటుందన్నారు. ఐటీ, తయారీ, బీఎఫ్ఎస్ఐ, ఫార్మాస్యూటికల్స్, జీసీసీలు, విద్యారంగంతో సహా పలు రంగాలలో 26 సంవత్సరాలకు పైగా అనుభవం ఉన్న నాయకత్వం, ప్రవర్తనా సలహాదారు జూజర్ శుక్లా హస్తక్ ఈ కార్యశాలలో ప్రధాన వక్తగా పాల్గొంటారని తెలిపారు. వ్యక్తులు, సంస్థలు తమ అత్యున్నత సామర్థ్యాన్ని గ్రహించేలా చేయడంలో బలమైన దృష్టితో, ఆమె ఆచరణాత్మక అంతర్దృష్టులు, ప్రతిబింబిత అభ్యాస పద్ధతుల యొక్క విశిష్టమైన సమ్మేళనాన్ని తీసుకొస్తారని వివరించారు.



## ప్రభుత్వ పెన్షనర్ల సంక్షేమానికి సంపూర్ణ సహకారం

### రామచంద్రపురం ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ విహారయాత్రకు 15 లక్షల రూపాయల అందచేత..

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**రామచంద్రాపురం, ఏప్రిల్ 15,ప్రభాత సూర్య :** పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ రిటైర్డ్ పెన్షనర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. రామచంద్రపురం ప్రభుత్వ పెన్షనర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన కాశీ, అయోధ్య, ఢిల్లీ విహారయాత్రను బుధవారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విహారయాత్ర కోసం 15 లక్షల రూపాయల సొంత నిధులను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతో అనుభవం కలిగిన తెలిసిన పెన్షనర్లు నియోజకవర్గ అభివృద్ధికి సలహాలు సూచనలు అందించాలని కోరారు. గత దశాబ్ద కాలంగా పెన్షనర్ల సంక్షేమానికి కృషి చేయడంతో పాటు.. వారికి సొంత భవనం సైతం నిర్మించి ఇవ్వడం జరిగిందని తెలిపారు. వారి కష్టసుఖాల్లో అండగా ఉంటున్నామని తెలిపారు. తమ సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్ కు పెన్షనర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, పరమేష్ యాదవ్, ఐలేష్, ప్రమోద్ గౌడ్, పెన్షనర్ల సంఘం ప్రతినిధులు రామిరెడ్డి, రాములు, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు, శివాజీ మహారాజ్ స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి కృషి చేయాలి: మాద్రి పృథ్వీరాజ్





**పటాన్చెరు, ఏప్రిల్ 15,ప్రభాత సూర్య :** పటాన్చెరు నియోజకవర్గంలోని వడక్పల్లి గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం మరియు ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హాజరై విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఎం. డి. ఆర్.ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ, డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలో సమానత్వం మరియు సామాజిక న్యాయం సాధించేందుకు అందరం కృషి చేయాలని, అలాగే ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తితో ధైర్యం, దేశభక్తి మరియు నాయకత్వ లక్షణాలను యువత అలవరచుకోవాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలు మరియు శివాజీ మహారాజ్ వీరత్వం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా నిలుస్తూ, సమాజ అభివృద్ధికి దారి చూపుతాయని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాంరెడ్డి, మాజీ జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దేవనంద్, మాజీ సర్పంచ్ శ్రీకాంత్, విజయ్, గ్రామ పెద్దలు, నాయకులు మరియు, ఎం. పి. ఆర్.యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీ హబ్‌లో ఉద్యోగ మోసాల నివారణ పై సమావేశం....





మాదాపూర్ ప్రభాత సూర్య : మాదాపూర్‌లోని ఐటీ హబ్ ప్రాంతంలోని ఐస్ప్రౌట్ భవనంలో కో-వర్కింగ్ స్పేస్ ప్రొవైడర్లతో ఉద్యోగ మోసాల నివారణపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి డీసీపీ ఉద్యోగ మోసాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మార్గనిర్దేశం చేశారు. కో-వర్కింగ్ స్థలాలను అద్దెకు ఇచ్చేముందు సంబంధిత సంస్థల నేపథ్యం, కార్యకలాపాలు, అందిస్తున్న ఉద్యోగాల స్వరూపం, శిక్షణ విధానం, శిక్షణ పొందుతున్న వారి సంఖ్య, గత చరిత్ర, కేసుల వివరాలు వంటి అంశాలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. సంస్థలపై సమగ్ర నేపథ్య పరిశీలన చేయడం ద్వారా మోసాలను నివారించవచ్చని తెలిపారు. సమావేశంలో మాదాపూర్ డివిజన్ ఏసీపీ, మాదాపూర్ మరియు రాయదుర్గం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతాలు...

**ఆలేరు ఏప్రిల్ 15 ప్రభాత సూర్య:** ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో ఐసిడిఎస్ కార్యాలయంలో పోషణ పక్వాడ 9నుండి 23 కార్యక్రమంలో భాగంగా సామూహిక శ్రీమంతాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా ఆలేరు మున్సిపలి చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ బిడ్డ ఎదుగుదలకు పోషకాహారం ప్రముఖ పాత్ర వహిస్తుందని,బిడ్డ యొక్క మెదడు అభివృద్ధి మొదటి 1000 రోజులలో జరుగుతుందని తెలిపారు .గర్భవతి సమయంలో గర్భిణీ తీసుకోవలసిన ఆహారం, జాగ్రత్తలు తెలియచేశారు. ప్రతీ గర్భిణి హాస్పిటల్లో నార్మల్ డెలివరీఅయ్యేలా చూసుకోవాలని సూచించారు .డెలివరీ తర్వాత ముర్రుపాలు పట్టించాలని తెలిపారు. ఆరు నెలల వరకు తల్లి పాలు పట్టించాలి అని,ఆరు నెలల నిండిన వెంటనే అనుబంధ పోషకాహారం అందించాలని తెలిపారు. రెండు సంవత్సరాల వరకు తల్లి పాలు కొనసాగించడం వలన రొమ్ము క్యాన్సర్ రాకుండా నిరోధిస్తుందనీ,బిడ్డకి బిడ్డ కి ఎడం ఉంటుందని తెలియచేస్తూ, అంగన్వాడి లో అందిస్తున్న పోషకాహారం ఉపయోగించు కోవాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో 2వార్డు కౌన్సిలర్ మరియమ్మ మార్క్, ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, తాసిల్దార్ ఆంజనేయులు, ఏపిఎం సత్యనారాయణ, సిడిపిఓ స్వరాజ్యం , సూపర్వైజర్ ఆండాలు, జ్యోతి, అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కామ్రేడ్ జార్జిరెడ్డిలకు PDSU,PYL ఆధ్వర్యంలో నివాళి..

**ఆలేరు ఏప్రిల్ 15 ప్రభాత సూర్య:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వజయంతి సందర్భంగా అదే విధంగా ౹ాణాఖ వ్యవస్థాపకుడు ఉస్మానియా యూనివర్సిటీ అరుణతార కామ్రేడ్ జార్జిరెడ్డి 54వ వర్ధంతి సందర్బంగా యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్,కామ్రేడ్ జార్జి రెడ్డి చిత్రపటానికి పూలమాలలు ౹ాణాఖ, ౹ూా ఆధ్వర్యంలో వేసి నివాళి అర్పించారు. ఈ సందర్బంగా ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి హక్కుల సాధనకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని, అదేవిధంగా లౌకిక రాజ్య స్థాపనే లక్ష్యంగా బడుగు బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాగబద్ధంగా హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్ కే దక్కిందన్నారు.జీనా హైతో మర్నా సీఖో,, కదం కదం పర్ లాడ్ నా సీఖో,, జీవించాలంటే మరణం గురించి నేర్చుకో,అడుగడున పోరాటం గురించి నేర్చుకో,అనే నినాదంతో ఉస్మానియా కేంద్రంగా వేలాది మంది విద్యార్థులను చైతన్య పరిచిన ఉస్మానియా నిప్పు కణం కామ్రేడ్ జార్జిరెడ్డి మృతి తీరనిలోటు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు బేజాడి వినోద, నాయకులు మహంకాళి, నరసింహ, పొరెల్లి రవితేజ, పాండు,మనితేజ్, స్ఫూర్తి, భాను , సన్నీ ,లోకేష్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## జగిని టెక్స్ టైల్స్, జగిని దంత వైద్యశాల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**నల్గొండ ప్రభాత సూర్య:** 12 వ బె టాలియన్ అన్నెపర్తి ప్రాంగణం నందు బుధవారం వేసవి కాలం సందర్బంగా పాదాచారుల దప్పిక తీర్చటానికి జగిని టెక్స్ టైల్స్, జగిని దంత వైద్య శాల వారిచే చలివేంద్రం ఏర్పాటు చేయనైనది. గత పదకొండు సంవత్సరాలనుండి ఇక్కడ చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నామని ప్రతీ ఒకరు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని బెటాలియన్ కమాండెంట్ వీరయ్య తెలిపారు. జగిని వెంకన్న మాట్లాడుతూ ప్రతి సంవత్సరము లాగే వేసవికాలంలో కూడా చలివేంద్రం లు ఏర్పాటు చేయటం మాకు చాలా సంతృప్తి, ఆనందదాయకం అని తెలిపారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ జగిని ఆదిత్య, జగిని వెంకన్న, కమండెంట్ వీరయ్య, అడిషనల్ నాగేశ్వర్రావు, డీఎస్పీలు, సీఐలు ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## మర్రిగూడ మండల కేంద్రంలో ఏప్రిల్ 21 న జరిగే హిందూ మహాసమ్మేళనం పోస్టర్ గ్రామ సర్పంచ్ శిరీష లోకేష్ గౌడ్ ఆవిష్కరణ


**మర్రిగూడ ఏప్రిల్ 15 ప్రభాత సూర్య:** ఈ కార్యక్రమం ఉద్దేశించి గౌరవ అధ్యక్షులు లోక వెంకట్ సాయినాథ్ శర్మ గారు మాట్లాడుతూ హిందూ సనాతన ధర్మం ని కాపాడాలి అని హిందువులంతా ఐక్యంతో ఉండి మాతృభూమి దేవాలయాల్లో జరుగుతున్న దాడులను అరికట్టాలని ఊర్లలో గుడి బాగుంటేనే ఊరు బాగుంటుందని హైందవ ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క హిందువు ఉందని హిందువులంతా కలిసి ఈనెల 21న జరగబోయే హిందూ మహాసమ్మేళనకు హాజరు కావాలని గడపలోనే కులం గడప దాటితే హిందువులనే నినాదంతో ఎందుకు సాగి మండలంలోని ప్రతి గడప నుండి హిందువులు ఈ సమ్మేళనానికి రావాలని ఇది ఆహ్వానంగా స్వీకరించి ప్రతి ఒక్కరూ కార్యక్రమం విజయవంతం చేస్తారని కోరుతున్నాం ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుమ్మకొండ విఠల్ రెడ్డి గారు విజయ రామారావు గారు నల్ల.యాదయ్య మాస చంద్రశేఖర్ కులుకులపల్లి యాదయ్య పగడాల లింగయ్య రఘు పందుల రాములు రాజేందర్ నాయక్ రఘు రాములు చెరుకు శ్రీరామ్ గ్యార గోపాల్ పనగంటి రవి హిందూ సమ్మేళ సమితి సభ్యులు పాల్గొన్నారు

## ప్రేమ్ నగర్ బీ బ్లాకులో పర్యటించినమాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ ..



**కొండాపూర్ ప్రభాత సూర్య :** కొండాపూర్ డివిజన్ పరిధిలోని, ప్రేమ్ నగర్ బీ బ్లాకులో బుధ వారం రోజు కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ జీహెచ్ఎంసీ అధికారులు, వాటర్ వర్క్స్ అధికారులు స్థానిక నాయకులు, ప్రజలతో కలసి క్షేత్ర స్థాయిలో పర్యటించి, పలు సమస్యలు తెలుసుకోవటం జరిగింది. ఈ సందర్భంగా ప్రేమ్ నగర్ బీ బ్లాకులో జరుగుతున్న సీవరేజ్ అవుట్ లెట్ పైప్ లైను పనులను హమీద్ పటేల్ , హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ వాటర్ వర్క్స్ అధికారి సందీప్ తో కలసి పరిశీలించటం జరిగింది. పనుల విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులను నిర్వహించాలని కాంట్రాక్టర్ కు సూచించటం జరిగింది. తధానంతరం ప్రేమ్ నగర్ ఏ బ్లాకు నుండి, ప్రేమ్ నగర్ బీ బ్లాకులోకి ఉన్న చిన్న ఓపెన్ నాలా యొక్క సమస్యను స్థానిక నాయకులు, జీహెచ్ఎంసీ అధికారులు ఈఈ శిరీష, ఏఈ భాస్కర్ గార్లతో కలసి పరిష్కారం దిశగా సమాలోచనలు, చర్చలు జరపటం జరిగింది. యుద్ధ ప్రతిపదికన స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులు కొరకు ప్రతిపాధన చెయ్యాలనిఈ సందర్భంగా అధికారులకు కోరటం జరిగింది. కాలనీలో కట్టిన భవనాలు, పెరిగిన జనాభాను దృష్టిలో పెట్టుకొని, ఓపెన్ నాలా యొక్క విస్తీర్ణం పెంచాలని, రానున్న వర్షం కాలంలోపే పనులు పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు హమీద్ పటేల్ సూచించారు. ఈ పర్యటనలో మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా జీహెచ్ఎంసీ అధికారులు ఈఈ శిరీష, ఏఈ భాస్కర్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి, వాటర్ వర్క్స్ అధికారులు సందీప్, స్థానిక సీనియర్ నాయకులు యన్ రూపారెడ్డి, డాక్టర్ రమేష్, గౌళ్ళం యాదగిరి, గిరి గౌడ్, వెంకటేష్ యాదవ్, అబేద్ అలీ, రాజు, రాజీ రెడ్డి, సైదులు, సత్తిబాబు, మల్లేష్, కచ్చావా దీపక్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నికకు నోటిఫికేషన్




**మిర్యాలగూడ ఏప్రిల్ 15:- (ప్రభాత సూర్య) :** మిర్యాలగూడ మునిసిపల్ కౌన్సిల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నికకు ఎన్నికల నోటిఫికేషన్ ను మునిసిపల్ కమీషనర్ జి. శ్రీనివాస్ బుధవారం జారీ చేశారు. గ్రేడ్ ఒన్ మున్సిపాలిటీ అయిన మిర్యాలగూడలో నల్గురు సభ్యులు మైనారిటీల నుండి ఒక మహిళ, ఒక జనరల్, ఇద్దరు మునిసిపల్ పాలనలో అనుభవమున్న, మాజీ కౌన్సిలర్ల కోటా కింద ఒకరు జనరల్, ఒక మహిళను ఎన్నుకొనున్నట్టు పేర్కొన్నారు. నలుగురు సభ్యుల ఎన్నికకు ఈ నెల 21 సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని, గడవు తర్వాత దరఖాస్తులు స్వీకరించరని తెలిపారు. దరఖాస్తు దారులు దరఖాస్తుతో అనుభవ ధృవీకరణ పత్రం, ఓటర్ ఐడి, ఆధార్ జిరాక్స్ ప్రతులు, మూడు పాస్ పోర్టు సైజు ఫోటోలు, మైనారిటీ ధృవీకరణ పత్రం జాతపర్చాలని కోరారు. ఈ నెల 21 నుండి 24వరకు కార్యాలయంలో పరిశీలన, 24 సాయంత్రం దరఖాస్తుదారుల తుది జాబితా ప్రకటిస్తామన్నారు. ఈ నెల 27న కో ఆప్షన్ సభ్యులను ఎన్నుకునేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్టు, ఎన్నికైన కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక వివరాలు సమావేశం అనంతరం నోటీసు బోర్డుపైన, వెబ్ సైట్ లో పెడ్తామని తెలిపారు.

# శేరిలింగంపల్లి జోన్‌లో సమీక్షా సమావేశం నిర్వహించిన సిఎంసి కమిషనర్ శ్రీమతి జి సృజన.....

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి జోన్ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారంపై సిఎంసి కమిషనర్ శ్రీమతి జి సృజన ఐఏఎస్ బుధవారం జోనల్ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడేఐఏఎస్., ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, యూబీడీ యూసీడీ విభాగాల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలోని ముఖ్య అంశాలు గడువులోగా పనులు పూర్తి: ప్రస్తుతం కొనసాగుతున్న పనులన్నింటినీ '99 రోజుల ప్రోగ్రాం'లో భాగంగా జూన్ 2అం, 2026 లోపు పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు. కనీసం 190 పనులను ఈ గడువులోగా పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. రోడ్ల నిర్వహణ జోన్‌లోని అన్ని రోడ్లకు ఎండ్-టు-ఎండ్ కార్పెటింగ్ చేయాలని, ఎక్కడా గుంతలు లేకుండా జూన్ 2 లోపు మరమ్మతులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అలాగే రోడ్లపై ఉన్న ఆక్రమణలను తక్షణమే తొలగించాలని ఆదేశించారు. మురుగునీటి కాలువల పూడికతీత: వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఏప్రిల్ చివరి నాటికి జోన్ అంతటా పూడికతీత పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం: వీధి దీపాల సమస్యలపై అసిస్టెంట్ ఇంజనీర్లు తక్షణమే స్పందించాలని, ప్రజల ఫిర్యాదులను ఎప్పటికప్పుడు




పరిష్కరించాలని సూచించారు. ఆస్తుల వివరాలు క్రీడా ప్రాంగణాలు, పార్కులు, కమ్యూనిటీ హాళ్లు వంటి ప్రభుత్వ ఆస్తుల పూర్తి సమాచారాన్ని సేకరించాలని, ఖాళీ స్థలాలకు 10 రోజుల్లోపు హద్దులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరిశుభ్రత మరియు దోమల నివారణ చెరువుల్లో గుర్రపుడెక్క తొలగింపు మే చివరి నాటికి పూర్తి కావాలని, దోమల నివారణకు ప్రతి 10 రోజులకు ఒకసారి ప్రతి ప్రాంతంలో ఫాగింగ్/స్ప్రేయింగ్ జరిగేలా షెడ్యూల్ రూపొందించాలని కమిషనర్ తెలిపారు. జంక్షన్ల సుందరీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందుకోసం కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యత (సీ ఎస్ ఆర్ )నిధులను వినియోగించుకోవాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా, విభాగాల మధ్య సమన్వయంతో పనిచేస్తూ లక్ష్యాలను సకాలంలో చేరుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రతి వారం సమీక్షా సమావేశాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భావజాలాన్ని వ్యాపింపచేద్దాం

## కామ్రేడ్ జార్జి రెడ్డి విప్లవ ఆశలయాలను కొనసాగిద్దాం..

**ఆలేరు ఏప్రిల్ 15 ప్రభాత సూర్య.:** ధర్మారెడ్డి గూడెం లో డాక్టర్ అంబేద్కర్ జయంతి, జార్జి రెడ్డి వర్ధంతి సభలను నిర్వహించిన ఐ ఎఫ్ టి యు,పీ ఓ డబ్ల్యూ నివాళు లర్పించిన కుటుంబసభ్యులు యాదగిరిగుట్ట మండలం ధర్మారెడ్డి గూడెం లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి, పీ డీ ఎస్ యు వ్యవస్థాపకులు,విప్లవ మేదావి,అమరుడు కామ్రేడ్ జార్జి రెడ్డి 54 వ వర్ధంతిని ఐ ఎఫ్ టి యు,పీ ఓ డబ్ల్యూ ల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఆ సంఘాల నాయకులు పాకాల నరేష్,సరితలు తమ పిల్లలతో కలిసి ఘనంగా నిర్వహించారు .మహనీయుల ఫోటోలకు పూలమాలలతో నివాళులర్పించారు.ఈ సందర్భంగా నరేష్, సరితలు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ భావజాలాన్ని పరిరక్షించలేమని,అంబేద్కర్ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెల్లేలా ముఖ్యంగా,అంబేద్కర్ భావజాలాన్ని ఉనికిలో,సజీవంగా లేకుండా చేయడం కోసం ఆర్ ఎస్ ఎస్,బీ జే పీ లు చేస్తున్న విషప్రచారాన్ని అడ్డుకోవడానికి అంబేద్కర్ వాదులు,ఆలోచనాపరులు ఆచరణాత్మక కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెల్లాలని అన్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆ నాడు దేశంలో అట్టడుగు వర్గాల ప్రజల మధ్యన కొనసాగిన వ్యత్యాసాలను,కుల వివక్షత, అసమానతలను రూపుమాపాలని ఆయన చేసిన కృషిని సమాజంలో పెంపొందించడానికి అంబేద్కర్ వాదులు,కమ్యూనిస్టులు కలిసి నడువాలని అన్నారు.



అంబేద్కర్ యొక్క భావజాలాన్ని లేకుండా చేయడం కోసం,మనువు రూపొందించిన మనుధర్మ శాస్త్రం కు అనుగుణమైన భావజాలాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తూ,అంతిమంగా భారత రాజ్యాంగాన్ని పాతరేయడానికి ఆర్ ఎస్ ఎస్, బీ జే పీ లు చేస్తున్న దుర్మార్గాలకు వ్యతిరేకంగా పోరాడకుండా అంబేద్కర్ ఆశయాలను సజీవంగా ఉంచలేమని అన్నారు. కామ్రేడ్ జార్జి రెడ్డి హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ లో విద్యార్థులకు ఎంతో ప్రీతిపాత్రుడుగా నిలిచాడని, ఓ యు లో మతోన్మాద శక్తులు విద్యార్థులపై సాగిస్తున్న ర్యాగింగ్ పేరుతో అరాచకాలను,దాడులను విరిచితంగా విద్యార్థి ఉద్యమాల ద్వారా ఎదుర్కొన్నాడని అన్నారు. సమాజం, ప్రజలు,సమానత, స్వేచ్ఛా,మనిషిని మనిషి గౌరవించే సంస్కృతిని పెంపొందించాడని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాకల కార్తీక, పాకాల వినూత్న తదితరులు పాల్గొన్నారు.

## ఊదరి నర్సింహ్మకు తెలంగాణ రాష్ట్ర దళిత రత్న అవార్డు

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల్లో అవార్డు అందజేత..

**చౌటుప్పల్, ఏప్రిల్ 15, ప్రభాత సూర్య::** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా దళిత వర్గానికి చేసిన సేవలు గుర్తించి ప్రభుత్వం దళితరత్న అవార్డులను అందిస్తోంది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ పరిధి తాళ్లసింగారం గ్రామానికి చెందిన ఊదరి నర్సింహ్మా తెలంగాణ రాష్ట్ర దళిత రత్న అవార్డుకు ఎంపికయ్యారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రవీంద్రభారతిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జయంతి ఉత్సవాల కో - చైర్మన్ లు దొమ్మాటి సుదర్శన్ బాబు, అల్లిబిల్లి మహేందర్ లు ఊదరి నర్సింహ్మకు తెలంగాణ రాష్ట్ర దళిత రత్న అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఊదరి నర్సింహ్మా మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర దళిత రత్న అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. కొన్ని సంవత్సరాలుగా పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టడంతో పాటు అణగారిన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పని చేశానని గుర్తు చేశారు. అన్ని వర్గాల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేశానని గుర్తు చేశారు. ప్రభుత్వం తనను గుర్తించి అవార్డు అందజేయడం జీవితంలో మర్చిపోలేని ఘట్టమన్నారు. తెలంగాణ రాష్ట్ర దళిత రత్న అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. భవిష్యతులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానన్నారు. అవార్డు ఎంపికలో సహకరించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## ఓపెన్ స్కూల్ 10వ, ఇంటర్మీడియట్ ప్రశ్న పత్రాలను పోలీస్ స్టేషన్లో భద్రపరిచిన డిపార్ట్మెంట్ అధికారులు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 15:-( ప్రభాత సూర్య)** తెలంగాణ ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ పరీక్షలు ఈనెల 20 నుంచి ప్రారంభం కానున్నతెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ, సార్వత్రిక విద్యాపీఠం పదవ తరగతి, ఇంటర్మీడియట్ ప్రశ్నాపత్రాలను బుధవారం మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో పత్రాల కస్టోడియన్లు గుడిపాటి కోటయ్య , నెహ్రూ, చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ అధికారుల సమక్షంలో డిపాజిట్ చేసి లాకప్ కు తాళం వేసి సీలు వేశారు. కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు ఏలే వినోద్ కుమార్, బండ వెంకటరెడ్డి, అశోక్ కుమార్, కృష్ణకాంత్, వెంకన్న, అమరేందర్ రెడ్డి, కర్నాటి శ్రీనివాస్, బొడ్డు సైదులు, నాగయ్య పాల్గొన్నారు.






# కార్పొరేట్‌కు ధీటుగా యూనివర్సల్ విద్యార్థుల విజయం






నవోదయ ఫలితాల్లో మెరిసిన యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు

34 మందికి సీట్లు.. ప్రతి యేటా ఇదే తరహా ఫలితాలు

ప్రపంచంలో శక్తివంతమైనది కేవలం విద్య ఒక్కటే

చిన్నపిల్లలు ఇష్టంగా చదవడం అలవాటు చేసుకోవాలి

గ్రామీణ విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే తమ లక్ష్యం

ఇబ్రహీంపట్నం యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ బాలరాజ్

యూనివర్సల్ కోచింగ్ సెంటర్ కు వెల్లువెత్తుతున్న అభినందనలు

ఆనందం వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు

**ఇబ్రహీంపట్నం ప్రభాత సూర్య : ఏప్రిల్ 15 :** ఇబ్రహీంపట్నం కేంద్రంగా విద్యా సేవలను అందిస్తున్న యూనివర్సల్ కోచింగ్ సెంటర్ మరోసారి విశిష్ట ఫలితాలతో అందరి ప్రశంసలు అందుకుంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఈ సంస్థ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విశేష విజయాన్ని సాధించారు. మొత్తం 34 మంది విద్యార్థులు నవోదయ విద్యాలయాల్లో ఉచిత విద్యకు ఎంపిక కావడం ద్వారా సంస్థ ప్రతిష్టను మరింతగా పెంచారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు కార్పొరేట్ స్థాయి పోటీని తట్టుకుని ఈ విజయాన్ని సాధించడం విశేషంగా చెప్పుకోవాలి. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గత ఏడు సంవత్సరాలుగా నిరంతరంగా విద్యా సేవలు అందిస్తున్న యూనివర్సల్ కోచింగ్ సెంటర్, తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తూ పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తోంది. ప్రతి సంవత్సరం నవోదయ, సైనిక్ స్కూల్ ప్రవేశాలు వంటి ప్రతిష్టాత్మక పరీక్షల్లో అధిక సంఖ్యలో విద్యార్థులను విజయపథంలో నడిపిస్తూ ముందంజలో కొనసాగుతోంది. ఈ సంవత్సరం వచ్చిన ఫలితాలు ఆ కృషికి నిదర్శనంగా నిలిచాయి. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థుల్లో మోక్షిత్, ప్రణయ్ రాజ్, కె.జయప్రకాశ్, ఎం.వైదిక్, శ్రీఆదిత్యవర్ధన్, ఏ. హర్షిత్ తేజ్, అకిరానందన్, సమన్వీ, రిత్విక్, హిమాన్షు, తేజశ్విని, మోక్షజ్ఞ, నిహాల్, ఆశ్వత్, సాయితనీష్, రేహాన్, హర్షిత్, జ్ఞానేష్, త్రివిక్రమ్, ఎన్.రిత్విక్, సాత్విక్, మోక్ష, అనీష్, సాయిప్రణవ్, వర్షిణి, చిత్రిక్, శ్రీమహా, వైష్ణవి, గౌతమ్, వంధన, చరణ్ తేజ్, గౌతమ్ వర్మ, ప్రణయ్ కుమార్, అభినయా, తదితరులు తమ ప్రతిభను చాటుకున్నారు. వీరందరూ క్రమశిక్షణతో చదువుతూ, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో నిరంతరం శ్రమించి ఈ స్థాయికి చేరుకున్నారు. ఫలితాల విడుదల అనంతరం బుధవారం యూనివర్సల్ కోచింగ్ సెంటర్‌లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపికైన విద్యార్థులను శాలువాలతో సత్కరించి, వారి తల్లిదండ్రుల సమక్షంలో అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ కోచింగ్ సెంటర్ నిర్వహణకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ఈ విజయాన్ని సంబరంగా జరుపుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు తక్కువ ఖర్చుతో ఉత్తమ విద్య అందించాలనే సంకల్పంతో ఈ సంస్థ ముందుకు సాగుతోంది. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యార్థులను తయారు చేస్తూ, వారి భవిష్యత్తును సుస్థిరంగా నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ విజయంతో సంస్థపై తల్లిదండ్రుల విశ్వాసం మరింత పెరిగింది. ఇదిలా ఉండగా, రాబోయే విద్యాసంవత్సరానికి సంబంధించిన నవోదయ మరియు సైనిక్ కోచింగ్ తరగతులు మే రెండో వారంలో ప్రారంభమవుతాయని డైరెక్టర్ ఎ.బాలరాజ్ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు, తల్లిదండ్రులు ముందుగానే నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 6302224279, 8885481117 సంప్రదించాలని కోరారు. మొత్తానికి, యూనివర్సల్ కోచింగ్ సెంటర్ సాధించిన ఈ విజయం కేవలం ఒక ఫలితం మాత్రమే కాదు, గ్రామీణ విద్యార్థులకు ఒక ప్రేరణ, ఒక నమ్మకం. సరైన మార్గదర్శకత్వం ఉంటే ఏ స్థాయికి అయినా చేరుకోవచ్చని ఈ ఫలితాలు మరోసారి నిరూపించాయి. దీంతో యూనివర్సల్ కోచింగ్ సెంటర్ ఉపాధ్యాయులు ధనంజయ్, విష్ణు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.



## గ్రామీణ ప్రజలు, రైతులకు ఉచిత పెరుగన్నం పంపిణీ

కార్యక్రమాన్ని ప్రారంభించిన బిఎల్ఆర్ దంపతులు



**మిర్యాలగూడ ఏప్రిల్ 15:-( ప్రభాత సూర్య) :** బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ప్రతిరోజు మధ్యాహ్నం 3 వేల మందికి పంపిణీ చేసే ఉచిత పెరుగన్నం పంపిణీ కార్యక్రమం రెండో రోజు బుధవారం స్థానిక మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సతీమణి మాధవి పెరుగన్నం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణానికి వచ్చే ప్రజలు, రైతులకు ఉపశమనం కోసం రోజు దాదాపు 3 వేల మందికి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమం జూన్ 2 వరకు కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిలుకూరు సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

## ఘనంగా న్యూ సిద్ధార్థ డిగ్రీ కాలేజ్‌లో ఐదవ వార్షికోత్సవ వేడుకలు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 15 (ప్రభాత సూర్య):** చింతల్‌లోని న్యూ సిద్ధార్థ డిగ్రీ కాలేజ్ లో ఐదవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భాస్కర్ రావు శ్రీనివాస్ రెడ్డి మధుసూదన్ రావు అరవింద్ హర్ష వర్ధన్ రెడ్డి శ్రీనివాస్ రావు హాజరయ్యారు. కార్యక్రమానికి కాలేజ్ ప్రిన్సిపాల్ వసుమతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు, పాటలు మరియు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రేక్షకులను అలరించారు. ముఖ్య అతిథులు విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కాలేజ్ డైరెక్టర్లు మరియు అధ్యాపకులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విజేతలకు బహుమతులు అందజేసి, విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

## బౌరంపేట శిఖర ఇంటర్నేషనల్ స్కూల్‌లో రోడ్డు భద్రతపై అవగాహన



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 15 ప్రభాత సూర్య):** ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక'లో భాగంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం బుధవారం బౌరంపేటలోని శిఖర ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. జీడిమెట్ల ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ కె. వెంకట్ రెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు రోడ్డు నిబంధనలపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ 'రోడ్డు భద్రత ప్రమాణం' చేశారు. అనంతరం వీడియో ప్రదర్శనల ద్వారా రోడ్డు ప్రమాదాలకు గల కారణాలను అధికారులు వివరించారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించడం, హెల్మెట్ స్ట్రాప్‌ను సరిగ్గా పెట్టుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు, వాహనం నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ వాడటం వల్ల కలిగే ప్రమాదాలు, రాంగ్ రూట్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్ వల్ల వచ్చే ఇబ్బందులు, సీట్ బెల్ట్ ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు లోతుగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఒక వినూత్న అంశం చోటుచేసుకుంది. గతంలో రోడ్డు ప్రమాదాలకు గురైన విద్యార్థులు తమ అనుభవాలను, తాము చేసిన పొరపాట్లను ఇతర విద్యార్థులతో పంచుకున్నారు. ఇది తోటి విద్యార్థుల్లో ట్రాఫిక్ నిబంధనల పట్ల మరింత బాధ్యతను పెంచింది. అనంతరం విద్యార్థులకు పోస్ట్ కార్డులు పంపిణీ చేశారు. తమ తల్లిదండ్రులు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా, సురక్షితంగా ప్రయాణించేలా కోరుతూ విద్యార్థులు లేఖలు రాశారు. ఈ లేఖలను వారి ఇంటి చిరునామాలకు పోస్ట్ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల ట్రాఫిక్ ఏసీపీ కె. వెంకట్ రెడ్డి, శిఖర ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ హేమలత, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులను రోడ్డు భద్రతా రాయబారులుగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని ఏసీపీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.



## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

సిఐటియు జిల్లా కార్యదర్శి సలీం

**మిర్యాలగూడ ఏప్రిల్ 15:-( ప్రభాత సూర్య):** రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె ఉధృత రూపం దాల్చుతుందని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి. సలీం అన్నారు. ఎనిమిదవ రోజు బుధవారం మిర్యాలగూడ విద్యుత్ సబ్ స్టేషన్ ముందు సమ్మెలో ఉన్న ఆర్టిజన్ కార్మికులకు మద్దతు తెలిపారు. కార్మికులకు ఏపీఎస్ఈబి పనిచేస్తున్న వారితోపాటు రూల్స్ అమలు చేయాలని, సంస్థలో శ్రమ దోపిడీ జరుగుతుందన్నారు. ఆర్టిజన్ కార్మికులు రోజుకు 8 గంటల మాత్రమే పనిచేయవలసిందిగా 24 గంటలు పని చేయించుకుంటూ శ్రమ దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. సంవత్సరానికి 300 రోజులు పని చేయాల్సిందిగా 450 పని చేయించుకుని వేతనాలు తక్కువ ఇస్తున్నారన్నారు. ఆర్టిజన్ కార్మికులతో పాటు వివిధ స్థాయిలో పనిచేస్తున్న వారు అత్యధికులు అన్ని విద్యార్హతలు కలిగి ఉన్నారన్నారు. కొందరు ఐటిఐ చేస్తే, ఎక్కువమంది ఇంటర్ డిగ్రీ పాలిటెక్నిక్, సాంకేతిక విద్య అభ్యసించిన వారున్నారన్నారు . 2017 జూలై 29న నాటి ప్రభుత్వం కార్మికులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది నేటికీ పరిష్కరించలేదన్నారు. సంస్థలో నియామకమైన నాటినుండి తక్కువ వేతనాలతో ఉద్యోగ విరమణ పొందుతూ 23 వేల నుండి 20వేల వరకు కార్మికులు తగ్గిపోయారని తెలిపారు . టీఎస్ ఎస్ఇబీలో ఉద్యోగులందరికీ ఒకే రకమైన సర్వీసు రూల్స్ పాటించకుండ కారుణ్య నియామకాల్లో విద్యార్హతను బట్టి నియామకాలు ఉండటం లేదన్నారు. సెలవు వర్తింపజేయడం క్రమశిక్షణ చర్యలు వంటి అంశాలు సీఎండి కాకుండా జిల్లా ఎస్ఇ పరిధిలో ఉండే విధంగా చూడాలన్నారు. సాధారణ బదిలీలు వర్తింపచేసే అంశాలు పరిశీలించాలని అదేవిధంగా సబ్ స్టేషన్ లో సరిపడా స్టాఫ్ లేకపోవడం వల్ల కనీస అవసరాలు లేకపోవడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నందున వీటిని సంబంధిత అధికారులకు కార్మికులు పలుమార్లు ఫిర్యాదు చేసిన పరిష్కారం కాకపోవడంతో కార్మికులు ఆందోళనతో ఉన్నారన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు మల్లేష్ గౌతమ్ రెడ్డి సైదులు రాజు రైతు సంఘం నాయకులు వెంకటేశ్వర్లు మంగారెడ్డి పాల్గొన్నారు.

# బాలానగర్‌లో అంబేద్కర్ విగ్రహం... బాబాసాహెబ్ ఆశయాలకు ప్రతీకగా ఘనంగా జయంతి వేడుకలు

### తెలంగాణ రాష్ట్ర దళిత సంఘ వ్యవస్థాపకులు ఆదిమూల రాము



**కూకట్ పల్లి, ఏప్రిల్ 15 (క్రైమ్ మిర్రర్) :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని బాలానగర్ ప్రాంతంలో అంబేద్కర్ ఆశయాలను ప్రతిబింబించే విధంగా ఘనంగా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. దళిత సోదరుల ఐక్యత, స్వాభిమానం, సామాజిక న్యాయం పట్ల కట్టుబాటును చాటేలా ఈ వేడుకలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తెలంగాణ రాష్ట్ర దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు ఆదిముళ్ల రాము అధ్యక్ష పదవిలో ఉన్న సమయంలో, బాలానగర్ ప్రధాన రహదారిపై అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు తీసుకున్న చొరవ విశేషంగా ప్రశంసలు అందుకుంది. ఈ విగ్రహ ప్రతిష్టాపనకు కూకట్ పల్లి నియోజకవర్గ శాసన సభ్యుడు మాధవరం కృష్ణారావు సహకారం అందించగా, విగ్రహ దాత నోముల సుదీప్ పటేల్ ఆర్థిక సహాయంతో ఈ కార్యం విజయవంతమైంది. దళిత సమాజం అత్యంత గొప్ప పండుగగా భావించే అంబేద్కర్ జయంతి వేడుకలను మరింత వైభవంగా నిర్వహించాలనే సంకల్పంతోనే ఈ విగ్రహాన్ని ప్రతిష్టించినట్లు ఆదిముళ్ల రాము పేర్కొన్నారు. ఈ విగ్రహం ద్వారా బాబాసాహెబ్ ఆశయాలు తరతరాలకు స్ఫూర్తినిస్తాయని, సమానత్వ సమాజ నిర్మాణానికి మార్గదర్శకంగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. జయంతి కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ శాసన సభ్యుడు మాధవరం కృష్ణారావు, విగ్రహ దాత నోముల సుదీప్ పటేల్, స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, విగ్రహ వ్యవస్థాపకుడు ఆదిముళ్ల రాము, సుంకే దీప్తి, సుంకే రమణ్ కుమార్, మేడి అశోక్, గిడిమెట్ల రమేష్, అమర్నాథ్, నల్ల విల్సన్, కలమూరి శ్రీనివాస్ రావు, చింతా నర్సింగ్, సూర్య నారాయణ, మహంకాళి శంకర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో బాబాసాహెబ్ చూపిన మార్గం, ఆయన సాధించిన విజయాలు, సమాజానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. సమాన హక్కులు, విద్య, స్వాభిమానం, సామాజిక న్యాయం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలను విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. బాలానగర్ ప్రాంతంలో ఈ కార్యక్రమం సామాజిక చైతన్యానికి కొత్త దిశగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్ష వేదిక కమిటీలు నియామకం



**ఖమ్మం ( ప్రభాత సూర్య ప్రతినిధి ):** తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక ఖమ్మం జిల్లా కన్వీనర్ భట్టు రాజేందర్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు నగర మండల కమిటీలను నియమించారు. ఈ సందర్భంగా ఖమ్మం నగర వైస్ ప్రెసిడెంట్ గా యాకుబ్ ని నియమించారు. ఖమ్మం రూరల్ మండలం అధ్యక్షుడిగా మోరు గోపి ని నియమించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించిన ఇన్స్పెక్టర్ నాగభూషణరావు





**మిర్యాలగూడ , ఏప్రిల్ 15:-( ప్రభాత సూర్య) :** ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు మిర్యాలగూడ ఒకటవ పట్టణ సీఐ ఎం.నాగభూషణ రావు, ఎస్ఐ ఎ.సైదిరెడ్డి, ఆధ్వర్యంలో ఒకటవ పట్టణ పరిధిలోని శాస్త్ర హై స్కూల్ నందు ఎర్రవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు రోడ్డు భద్రత మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మైనం చంద్రశేఖర్, కరస్పాండెంట్ పాశం శ్రీధర్ రెడ్డి, ప్రిన్సిపాల్ పాశం సింధురెడ్డి రోడ్డు సేఫ్టీ నిబంధనలు, హెల్మెట్ ధరించటం, బస్సు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. పాఠశాల విద్యార్థులతో రోడ్డు భద్రత మీద అవగాహన కల్పిస్తూ మానవహారం ఏర్పాటు చేశారు.

# సోషల్ మీడియా ట్రెండ్స్ వెంట పడకండి...





### ట్రాఫిక్ రూల్స్ పాటించండి: సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్.....

**మాదాపూర్ ప్రభాత సూర్య :** సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా, మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేఎల్ఎచ్ యూనివర్సిటీ, విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రోడ్డు భద్రత మరియు సామాజిక బాధ్యతపై దిశానిర్దేశం చేశారు. ప్రస్తుత సోషల్ మీడియా ట్రెండ్స్ గురించి విద్యార్థులతో జరిగిన ఇంటరాక్టివ్ సెషన్‌లో, ఐపీఎల్ జట్లు మరియు సినిమా హీరోల గురించి యువతలో విపరీతమైన చర్చ జరుగుతోందని సీపీ గుర్తించారు. మనం అభిమానించే సెలబ్రిటీలు లేదా క్రీడా బృందాలు ఎప్పుడైనా మన వ్యక్తిగత క్షేమం గురించి అడిగారా అని ప్రశ్నించారు. కేవలం మన కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు సమాజం మాత్రమే మన క్షేమాన్ని కోరుకుంటారన్నారు. కాబట్టి వారి కోసం మనం బాధ్యతాయుతంగా ప్రవర్తించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు సీపీ పలు సూచనలు చేస్తూ.. మొబైల్ ఫోన్ మన నియంత్రణలో ఉండాలని, మనం దానికి బానిసలం కాకూడదని హితవు పలికారు. ముఖ్యంగా వాహనాలు నడిపేటప్పుడు లేదా రోడ్లపై నడిచేటప్పుడు మొబైల్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు . విద్యార్థులు తమ విలువైన సమయాన్ని కెరీర్ మరియు భవిష్యత్తుపై దృష్టి పెట్టాలన్నారు. ఇది రోడ్డు భద్రత యొక్క ఆవశ్యకతను సభలో ఉన్న వారందరికీ స్పష్టం చేసింది. రోడ్డు ప్రమాదాల తీవ్రతను విద్యార్థులకు వివరిస్తూ, గతంలో తమ కుటుంబాల్లో ఎవరికైనా ప్రమాదాలు జరిగాయా అని సీపీ అడగగా, పలువురు విద్యార్థులు తమ వ్యక్తిగత అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భం గా దీక్షిత మాట్లాడుతూ...2001 సమయంలో మా నాన్నగారు ఒక భయంకరమైన రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఆ ప్రమాదంలో ఆయన తన రెండు కాళ్లను కోల్పోయారు. ఆ అనుకోని సంఘటన వలన మా కుటుంబానికి కోలుకోలేని దెబ్బ తగిలించింది. అంతే కాకుండా మా జీవితాలను ఆర్థికంగా, సామాజికంగా, మానసికంగా పూర్తిగా మార్చివేసింది. అదే సమయంలో నేను కూడా రోడ్డు ప్రమాదాన్ని ఎదుర్కొన్నాను. ఒక చిన్న అజాగ్రత్త ఎంతటి పెద్ద విషాదానికి దారి తీస్తుందో మేము అనుభవించాం. ఆ ఘటనలు నా జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేని చేదు జ్ఞాపకాలుగా మిగిలిపోయాయి. అందుకే పోలీసులు మరియు అధికారులు చెబుతున్నట్లుగా, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలి. ప్రమాదం జరిగిన తర్వాత బాధపడటం కంటే, అది జరగకముందే జాగ్రత్తపడటం ఎంతో ముఖ్యము. రోడ్డుపై మనం తీసుకునే చిన్నపాటి జాగ్రత్తలు మన ప్రాణాలను మాత్రమే కాదు, మనపై ఆధారపడిన కుటుంబాన్ని కూడా కాపాడుతాయి. కాబట్టి బాధ్యతగా వాహనాలు నడుపుతూ, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, సురక్షితంగా జీవిద్దాం అన్ని ఆమె తెలుపుతూ మరో రోడ్డు ప్రమాద బాధితుడు, విద్యార్థి ఆల్బర్ట్ మాట్లాడుతూ..నేను ఒక ప్రమాదానికి గురయ్యాను, నాకు తీవ్ర గాయాలయ్యాయి. అది నాకు ఎంతో గుణపాఠాన్ని నేర్పింది. రోడ్డుపై వెళ్లేటప్పుడు ఎడమ, కుడి వైపుల గమనిస్తూ ఉండటం మరియు ట్రాఫిక్ నిబంధనలను పాటించడం చాలా ముఖ్యం. నాకు ఎదురైన ఆ అనుభవం ద్వారా నేను తెలుసుకున్నది ఏమిటంటే, ప్రయాణంలో వేగం కంటే ప్రాణం ముఖ్యం. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి మరియు చిన్ స్ట్రాప్(హెల్మెట్ బెల్ట్ ) ను సరిగ్గా పెట్టుకోవాలి. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో రూల్స్ పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని కోరుకుంటున్నాను."ఈ సందర్భం గా రియా మాట్లాడుతూ...తాను టీవీల్లో మరియు రోడ్లపై జరిగే ప్రమాదాలను చూసినప్పుడు, సురక్షితంగా వాహనాలు నడపడం ఎంత ముఖ్యమో అర్థం చేసుకున్నానని తెలిపారు. తన వ్యక్తిగత అనుభవాల వల్ల ఈ అవగాహన మరింతగా పెరిగిందని అన్నారు. మనం బయటకు వెళ్లిన ప్రతిసారి ఇంట్లో మన కోసం ఎదురు చూస్తున్న కుటుంబ సభ్యులను గుర్తు పెట్టుకోవాలని ఆమె సూచించారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని, అందుకే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటించాలని పేర్కొన్నారు. సురక్షితంగా వెళ్లి సురక్షితంగా తిరిగి రావడం మన బాధ్యత అని, కుటుంబం కోసం జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, రోడ్డు భద్రతపై తమ అభిప్రాయాలను పంచుకున్న విద్యార్థులు దీక్షిత, ఆల్బర్ట్ మరియు రియాను సీపీ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన పెంపొందించడం, బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడమే ఈ అరైవ్ అలైవ్ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ సదస్సులో ట్రాఫిక్ డీసీపీ-× జే. రంజన్ రతన్ కుమార్, ఏడీసీపీ-× జి. హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీలు కె. చంద్రశేఖర్ రెడ్డి, మాదాపూర్ లా అండ్ ఆర్డర్ సీ ఎచ్ . శ్రీధర్, కేఎల్ఎచ్ యూనివర్సిటీ డీన్ బి. ఆనంద్, కొండాపూర్ ఎంవీఐ నవీన్, మాదాపూర్ ట్రాఫిక్ ఎస్‌హెచ్ఓ ఎ. శ్రీధర్ కుమార్, ఆర్ఐ శ్రీకాంత్, డీఐ విజయ్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు .

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ రజిత శ్రీరాములు...



ఆలేరు ఏప్రిల్ 15 ప్రభాత సూర్య: మోటకొండూరు మండలం పెద్ద బావి చాకంపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆలేరు వారి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పెద్దబావి చాకంపల్లి గ్రామ సర్పంచ్ వేల్పుల రజిత శ్రీరాములు ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని సరైన ధరకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని తెలిపారు. ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలతో కేంద్రాలకు తీసుకోవచ్చు ప్రభుత్వం ప్రకటించిన కనీసం మద్దతు ధరకు పొందాలని సూచించారు . దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని అన్నారు. అనంతరం తాసిల్దార్ రాజేందర్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఆలేరు పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు మొగులగాని మల్లేష్ , మరియు ఉప సర్పంచ్ చేపూరి అంజిరెడ్డి వార్డు మెంబర్లు వాకిటి మల్లారెడ్డి,జల్తా రాజు, బండ రజిని,వేల్పుల నాగరాణి, సాపిడి నవ్య, ఆర్ ఐ లు ఆసిఫ్, రామారావు, ఏపీఎం, జిపిఓ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సాపిడి ఉపేందర్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొక్క నాగిరెడ్డి , పెద్దబావి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మాధవ రెడ్డి , రైతులు మరియు పిఎసిఎస్ ఆలేరు కార్యదర్శి ఇందూరి వెంక రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**పెగడపల్లి ఏప్రిల్ 15 ( ప్రభాత సూర్య):** పెగడపల్లి మండల ఏడుమో ట పల్లె గ్రామంలో బిట్ కేంద్రంలో వడ్లు కొనుగోలుకు సిద్ధంగా ఉందని త్వరలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభం చేసుకుంటామని ఆల్ ఇండియా బంజారా సేవ్ సంగ్ జగిత్యాల జిల్లా యువజన సంఘం అధ్యక్షులు నగవత్ జీవన్ నాయక్ తెలిపారు రైతులకు సౌకర్యార్థంగా ఖర్చు తగ్గాయని మాకు కేంద్రం కేటాయించిన వారికి జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్, ఆర్డీఓ మధుసూదన్, జగిత్యాల జిల్లా డి సి ఓ మనోజ్, పెగడపల్లి తహసిల్దార్ ఆనంద్, ఆర్ ఐ శ్రీనివాస్, సహకార సంఘం డివిజనల్ స్పెషల్ ఆఫీసర్ మల్లేశం, సీఈఓ గోపాల్ రెడ్డి, అధికారులకి మండల ప్రజా ప్రతినిధులకు మండల నాయకులకి, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులకు, సింగల్ విండో సభ్యులకు ప్రజాప్రతినిధులకు, రైతులు గ్రామ ప్రజలు ఆల్ ఇండియా బంజారా సేవా సంగు యువజన సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు నాగవత్ జీవన్ నాయక్, అధికారులకి ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు

# చేపలు పట్టేందుకు వెళ్లి విద్యుతాఘాతానికి గురై ఒకరి మృతి

**మిర్యాలగూడ , ఏప్రిల్ 15:- ప్రభాత సూర్య:** మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన బుట్టి నాగయ్య (40)బుధవారం వజీరాబాద్ మేజర్ కాలువలో చేపలు పట్టడం కోసం వెళ్లి కాలువ పక్కనే ఇల్లున్న పేయ్యల సుగుణమ్మ ఇంటిలోనీ కరెంట్ బోర్డులో వైరు పెట్టి చేపలు పట్టడం కోసం కాలువలో దిగగా మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే చనిపోయినాడనే విషయంలో మృతుని భార్య బుట్టి కవిత ఇచ్చిన దరఖాస్తుపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



# మర్రిగూడ మండలం కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు

**మర్రిగూడ ఏప్రిల్ 15 ఏప్రిల్ ప్రభాత సూర్య :** మర్రిగూడ మండలం కేంద్రం లో మహిళా సంఘము ఐ.కె. పి... సెంటర్ ఆధ్వర్యంలో మర్రిగూడ మండలం తహసీల్దార్ జె. శ్రీనివాస్ , మర్రిగూడ ఎంపీడీఓ మనయ్య ఏపీఎం వెంకటేష్, మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ , మర్రిగూడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్ ,మాజీ మార్కెట్ చైర్మన్ పాల్వాయి అనిల్ కుమార్ రెడ్డి , మార్కెట్ డైరెక్టర్లు అన్ని గ్రామాల సర్పంచ్ లతో కలిసి దొడ్డురకం మరియు సన్నరకం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.....కావున రైతులు గిట్టుబాటు ధరకు అమ్ముకోవాలని అధికారులు సూచించారు ఈ కార్యక్రమంలో లిమార్కెట్ డైరెక్టర్లు,డీసీసీ ఉపాధ్యక్షుడు మేకల జగన్ మోహన్ రెడ్డి,జమ్ములవేంకటేష్ గౌడ్,అన్ని గ్రామాల సర్పంచ్ లు,వీరమళ్ళ లోకేష్, కొడలా వెంకట్ రెడ్డి, పాదం రవి,లపంగి నర్సింహా, గుణగంటి నర్సింహా,రామావత్ లక్ష్మణ్ మాజీ సర్పంచ్ లు,కుంభం శ్రీనివాస్ రెడ్డి, జంగిలి రవి,మాజీ ఎంపీటీసీ తుమ్మల వరప్రసాద్,యూత్



కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు అబ్బానగోనీ రాము యాదవ్,మరియు మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మునగాల జాగాల్ రెడ్డి,ఎలిమినేటి సత్తిరెడ్డి, మాతంగి నవీన్, బాయికాడి కొండల్,సిలువేరు యాదయ్య,సిర్పంగి శ్రీనివాస్,గ్రామ శాఖ అధ్యక్షులు,కారింగు నర్సింహా,మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు గ్యార వెంకటేష్, వంపు రామ్ చరణ్ మండల నాయకులు సంఘ బంధం అధ్యక్షురాలు, సంఘ బంధం వివోఏ లు, మహిళా సంఘము సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# భాషిత జూనియర్ కాలేజీ అక్రమాలపై తక్షణ చర్యలు తీసుకోవాలి: ఎన్ ఎస్ యు ఐ డిమాండ్

## భాషిత జూనియర్ కాలేజీకి కేటాయించిన పరీక్షా కేంద్రాన్ని తక్షణమే రద్దు చేయాలి

## ఒకే కోడ్ కింద మూడు వేర్వేరు క్యాంపస్లను నిర్వహిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారు...?

## విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న వారిని సహించేది లేదు

**కూకట్ పల్లి, ఏప్రిల్ 15 (ప్రభాత సూర్య) :** తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ తరఫున గొల్ల జాన్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కుందన్ యాదవ్‌తో కలిసి బుధవారం అకాడమిక్ జాయింట్ సెక్రటరీ కె. వసుంధరా దేవి కి వినతిపత్రం సమర్పించారు. ఇంటర్మీడియట్ బోర్డు నియమాలను బహిరంగంగా ఉల్లంఘిస్తున్న బసిష్ట కాలేజీపై తక్షణ కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. భాషిత జూనియర్ కాలేజీ (కోడ్: 59219) యాజమాన్యం ఇంటర్మీడియట్ బోర్డు నియమాలను బహిరంగంగా ఉల్లంఘిస్తున్నదని తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ తీవ్రంగా ఖండించారు. ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదులు, రెండు రిమైండర్లు ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తీవ్ర నిర్లక్ష్యం, అనుమానాస్పద వ్యవహారం అని ఎన్ ఎస్ యు ఐ ఆరోపించింది.

**ఎన్ ఎస్ యు ఐ బయటపెట్టిన కీలక అక్రమాలు**

ఒకే కోడ్ (59219) కింద మూడు వేర్వేరు క్యాంపస్‌లను అక్రమంగా నిర్వహించడం. అనుమతులు లేని, భద్రతా ప్రమాణాలు లేని భవనంలో కాలేజీ నిర్వహణ, భవనంలోని 5వ అంతస్తును వి పి ఓ ఆర్ ఇన్స్టిట్యూట్‌కు అద్దెకు ఇచ్చి వాణిజ్యంగా వినియోగించడం, ఇది బోర్డు నియమాలకు విరుద్ధం, విద్యా వ్యవస్థను ఆర్థిక లాభాల కోసం దుర్వినియోగం చేయడం అంటే విషయాలను బయటపెట్టారు. అనంతరం ఎన్ఎస్యుఐ నాయకుడు గొల్ల జాన్ మాట్లాడుతూ ఇది సాధారణ తప్పు కాదని, ఇది విద్యా వ్యవస్థను దుర్వినియోగం చేసే ఒక సుస్థిర అక్రమమని,




అధికారులు మౌనం పాటించడం పట్ల తీవ్ర అనుమానాస్పదం వ్యక్తం అవుతుందని అన్నారు. భాషిత జూనియర్ కాలేజీకి కేటాయించిన పరీక్షా కేంద్రాన్ని తక్షణమే రద్దు చేయాలిఅని, కాలేజీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒకే కోడ్ కింద బహుళ క్యాంపస్‌ల నిర్వహణపై వెంటనే దర్యాప్తు చేపట్టాలని అన్నారు. అక్రమ అద్దె, ఆర్థిక లావాదేవీలపై పూర్తి విచారణ జరపాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని



అన్నారు. సంబంధిత అధికారులపై ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో హైకోర్టును ఆశ్రయిస్తామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, నిరసనలు చేపడుతుందని, బాధ్యులైన అధికారులను బహిర్గతం చేస్తామని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలు ఆడుతున్న వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని ఎన్ ఎస్ యు ఐ స్పష్టం చేసింది.

# టిడిపి కార్యనిర్వాహక ధ్యక్షుడిగా లోకేశ్



అమరావతి: టిడిపి కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మంత్రి నారా లోకేశ్‌ను ప్రకటించింది. పార్టీకి ఇప్పటి వరకు జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న లోకేశ్‌ఓ రకంగా ప్రమోషన్ పొందారు. మెల్లగా ఆయన చంద్రబాబుకు ప్రత్యామ్నాయంగా ఎదుగుతున్నారు. ఇప్టపికే పార్టీలో అంతా తానై నడిపిస్తున్నారు. ఇకపోతే తెదేపా ఏపీ అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస్ కొనసాగనున్నారు. పొలిటిబ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీలను ఈ మేరకు పార్టీ ప్రకటించింది. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శులుగా రామ్మోహన్ నాయుడు, బైరెడ్డి శబరి, రాజేశ్ కిలార్‌లను పార్టీ నియమించింది. సీనియర్లకు గౌరవమిస్తూ.. కొత్తవారికి అవకాశాలు కల్పిస్తూ.. సామాజిక కోణంలో నూతన కమిటీల కూర్పు జరిగింది. విధేయత, కష్టపడే తత్వం, అనుభవం లెక్కించి అధిష్ఠానం పదవులు ఇచ్చింది. నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు రాని వారికి పార్టీ పదవుల ద్వారా న్యాయం కల్పించింది. అన్ని సమీకరణాలు బేరీజు వేసుకుని కమిటీల కూర్పుపై పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు కసరత్తు చేశారు. 29 మందితో పొలిట్ బ్యూరో, 31 మందితో జాతీయ కమిటీ, 185 మందితో రాష్ట్ర కమిటీ కూర్పు చేశారు. జాతీయ ప్రధాన కార్యదర్శులు-3, జాతీయ ఉపాధ్యక్షులు-18, జాతీయ అధికార ప్రతినిధులు-10రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు-7, రాష్ట్ర ఉపాధ్యక్షులు-16, రాష్ట్ర అధికార ప్రతినిధులు-14, రాష్ట్ర జోనల్ కో-ఆర్డినేటర్లు-10, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు-59, రాష్ట్ర కార్యదర్శులు-77 తో పునర్నిర్మించారు. ఓ మండల పార్టీ అధ్యక్షురాలికి, ఓ క్లస్టర్ ఇన్ఛార్జికి నేరుగా పొలిట్ బ్యూరోలో చోటు కల్పిస్తూ సంచలన నిర్ణయం తీసుకకున్నారు. పార్టీ అత్యున్నత స్థాయి కమిటీ పొలిట్ బ్యూరోలో చోటు దక్కించుకున్న గజపతినగరం మండల పార్టీ అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి, మంగళగిరి క్లస్టర్ ఇన్‌ఛార్జ్ గుత్తికొండ ధనుంజయ్ అత్యున్నత స్థాయికి ఎదిగారు. రాష్ట్ర కమిటీలోని 185 మందికి గానూ... 50 మంది మహిళలకు చోటు, పొలిట్ బ్యూరో, జాతీయ కమిటీల్లోనూ మహిళలకు సముచిత స్థానం కల్పించారు. జనాభా దామాషా పద్ధతిన, సామాజిక, ప్రాంతీయ సమీకరణాలు బేరీజు వేసుకుని కమిటీల కూర్పు చేశారు. 185 మంది రాష్ట్ర కమిటీ సభ్యుల్లో 122 మంది బడుగులకు స్థానం కల్పించింది. బీసీ-77, ఎస్సీ-25, ఎస్టీ-7, మైనార్టీ-13 మందికి రాష్ట్ర కమిటీలో చోటు దక్కింది. 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అన్ని కోణాల్లో విశ్లేషించి చంద్రబాబు కమిటీల కూర్పు చేపట్టినట్లు అర్థంఅ వుతోంది.



# ఘనంగా సందుల సురేష్ జన్మదిన వేడుకలు..

**ఆలేరు ఏప్రిల్ 15 ప్రభాత సూర్య:** ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో బుధవారం మాజీ సర్పంచ్ సందుల సురేష్ గౌడ్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్ ఓబిసి పట్టణ అధ్యక్షుడు పోరెల్ల సతీష్, ఐఎన్టి యు సి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్, కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి మైల వెంకటేష్ ,సీనియర్ నాయకులు చెక్క పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలు మానుకోవాలి....




**ఆలేరు ఏప్రిల్ 15 ప్రభాత సూర్య:** బిఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు సోషల్ మీడియా వేదికలైన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రతిష్టను దెబ్బతీసేలా అసత్యాలతో కూడిన పోస్టులు చేస్తూ ప్రజలకు తప్పుడు సందేశాలు ఇస్తున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు యాదగిరిగుట్ట డిఎస్పీ మరియు ఆలేరు ఎస్‌హెచ్‌ఓలకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ముందంజలో నిలపడానికి అహర్నిశలు కృషి చేస్తూ అభివృద్ధి దిశగా నిత్యం ప్రజల్లో ఉంటున్నారని అన్నారు. అలాంటి నాయకుడిపై తప్పుడు ప్రచారం చేయడాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. తప్పుడు ప్రచారాలను ప్రోత్సహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు నీచ రాజకీయాలు మానుకోవాలని సూచించారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన బిఆర్ఎస్ (KCR-Cult 2.0) పేరుతో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని అయన తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో బైరాన్ నగర్ సర్పంచ్ కంపరాజు వెంకటేశ్వరరాజు, మండల నాయకులు కంతి నాగరాజు, వీరభద్రం రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ పేలుడు ఘటనపై మంత్రి సవిత దిగ్భ్రాంతి

## బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి

## ఘటనపై విచారణకు ఆదేశించిన మంత్రి

సత్యసాయి,ఏప్రిల్15: కుమ్మరవాండ్లపల్లిలో గ్యాస్ పేలుడు ఘటనపై ఏపీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర ఆవేదన కలిగించిందని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీశ్ కుమార్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఘటనపై వెంటనే సమగ్ర దర్యాప్తు నిర్వహించి పూర్తి నివేదిక సమర్పించాలని అధికారులకు మంత్రి సవిత ఆదేశ్యాలు జారీ చేశారు. ఈ ఘటన వెనుక ఏవైనా అసాంఘిక శక్తుల ప్రమేయం ఉన్నట్లయితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. గాయపడిన వారికి ఉత్తమ చికిత్స అందిస్తామని, బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే ఆస్తి నష్టంపైనా పూర్తి వివరాలు సేకరిస్తామని తెలిపారు మంత్రి సవిత. ఇళ్లలో పేలుడు పదార్థాలను నిల్వ చేయడం అత్యంత ప్రమాదకరమని, అది చట్టరీత్యా నేరమని ఆమె హెచ్చరించారు. అయితే, డిటోనేటర్లు, అమ్మోనియం సల్ఫేట్ వల్లే ప్రమాదం జరిగినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. వెంకన్న, సంపత్ కుటుంబం డిటోనేటర్ల సహాయంతో కొండల్లో రాళ్లను పగలకొట్టి అమ్ముకుంటున్నారు. వీటిని ఇంట్లో పెట్టడంతో ప్రమాదం జరిగి ఐదుగురు మృతిచెందారు.

# రామాలయానికి అనుమతులు ఉన్నాయి

## కేసు వేసిన వారి చర్చిలకే అనుమతులు లేవు

## ఆకివీడు రామాలయ నిర్మాణంపై డిప్యూటి స్పీకర్

భీమవరం,ఏప్రిల్15: పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడులో రామాలయం నిర్మించేందుకు కోటి రూపాయలు సమకూరాయని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తెలిపారు. నగదు మొత్తం భక్తులే ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. త్వరలో అన్ని అనుమతులతో రామాలయం నిర్మిస్తామని తేల్చి చెప్పారు. ఆకివీడులో రామాలయం ఉందని ముందుగా తనకు సాక్షి మీడియా ద్వారానే తెలిసిందని.. రాముడి కోసం వెళ్తే తనపై దాడి చేయించారని డిప్యూటీ స్పీకర్ ఆరోపించారు. అనుమతి లేకుండా రామాలయం కడుతున్నామని న్యాయవాది జడా శ్రావణ్ సహా మరో ఇద్దరు హైకోర్టులో పిటిషన్ వేశారని తెలిపారు. ఈ పిటిషన్‌పై హైకోర్టులో నేడు విచారణ జరిగిందని అన్నారు . ఆలయం, మసీదు, చర్చి నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్ అనుమతి తప్పనిసరని.. పర్మిషన్ లేకుండా రామాలయం కడుతున్నట్లు పిటిషన్ ద్వారా వారు కోర్టుకు చెప్పారన్నారు. అనుమతి లేని చర్చిలపైనా చర్యలు ఉండాలని తానూ చెబుతున్నట్లు రఘురామకృష్ణరాజు తెలిపారు. అయితే, పిటిషన్లు వేసిన వారు నిర్వహిస్తున్న చర్చిలకూ ఎటువంటి అనుమతి లేదని ఆయన ఆరోపించారు. అనుమతులు లేకుండా రామాలయం నిర్మాణం జరగదని కోర్టుకు తాను విన్నవించినట్లు చెప్పుకొచ్చారు. అక్రమ నిర్మాణాలను తొలగించాలని అధికారులను తాను కోరుతున్నట్లు పేర్కొన్నారు.

## ఎడిటోరియల్



# ఎన్నికల ఫలితాలు పనితీరుకు గీటురాయి కాదు !

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటి వరకు ప్రయోజనాత్మక నిర్ణయాలు ఇంకా తీసుకోలేదు. అయితే వరుస ఎన్నికల్లో గెలవడం వల్ల అధిష్టానం వద్ద మార్కులు కొట్టేశారు. మంత్రులంతా కలసి కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, రాహుల్‌ను కలిసి శహభాష్ అనిపించుకున్నారు. ఇలాగే పనిచేయండని కాంగ్రెస్ అగ్రనేతలు దీవించి పంపారు. ఇది మాత్రమే కాంగ్రెస్ విజయం కాదు. ఢిల్లీలో కూర్చున్న నేతలకు రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన లేదు. సిఎం రేవంత్ కూడా క్షేత్రస్థాయి సమస్యలపై ఇంకా దృష్టి సారించలేదు. ప్రధానంగా తాగు,సాగునీటి సమస్యలు, రైతుల నుంచి ధాన్యం సేకరణ, గిట్టుబాటు ధరలు అందించడం, నిరుద్యోగ సమస్యలు తీర్చడం వంటివన్నీ ప్రధానంగా వెన్నాడుతున్నాయి. క్షేత్రస్థాయిలో తెలంగాణలో అనేకానేక సమస్యలు వెన్నాడుతున్నాయి. కెసిఆర్ ప్రభుత్వం ఉన్న సమయంలో ఉన్న సమస్యలే ఇంకా ఉన్నాయి. అవేవీ పరిష్కారం కాలేదు. రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో బలంగా వ్యాపించిన తరుణంలో మునిసిపల్ ఎన్నికలు జరిగాయి. అంతకు ముందు పంచాయితీ, ఇంకా అంతకుముందు రెండు ఉప ఎన్నికలు జరిగాయి. వీటన్నింటిలో కాంగ్రెస్ విజయం సాధించింది. ఇవన్నీ కూడా కాంగ్రెస్ పాలనకు గీటురాయి కాబోవు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వంపై కొంత కాలంగా విరుచుకుపడుతోంది. రేవంత్‌రెడ్డి సర్కార్ పనైపోయినట్టేనని ప్రచారం చేస్తోంది. ఆ పార్టీ నాయకులు అది నిజమని కూడా నమ్ముతున్నారు. ఈ ప్రచారానికి తోడు ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటినందున ఇటీవలి వరుస ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే బిఆర్ఎస్ అంచనాకు భిన్నంగా కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించింది. కేటీఆర్,హరీష్ రావులుకు ఈ ఫలితాలు ఓ రకంగా హెచ్చరిక లాంటివి. ఎందుకంటే గత పాలనలో తాము చేసిన పాపాలను పక్కన పెట్టి అదేపనిగా విమర్శలు చేస్తూ పోతే ప్రజలు ఆదరిస్తారని అనుకుంటున్నారు. ప్రజలు అన్ని విషయాలు తెలుసుకుంటున్నారు. ఏవరేమిటో గ్రహిస్తున్నారు. అయితే సిఎం రేవంత్ అందరినీ కలుపుకుని వరుస విజయాలను సాధిస్తున్నారు. కాంగ్రెస్ అంటేనే అసమ్మతి గుర్తుకు వస్తుంది. ఆ పార్టీలో ఎవరికి వారే ముఖ్యమంత్రి స్థాయి నాయకులమని భావిస్తారు. ఏక నాయకత్వాన్ని అంగీకరించరు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇప్పటికీ తమ నేతగా అంగీకరించడం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఆయన జూనియర్ అని పలువురు వ్యాఖ్యానిస్తూనే ఉన్నారు. కాంగ్రెస్‌లో సీనియర్లం అని భావిస్తున్న వాళ్లు రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఇప్పటికీ అంగీకరించడం లేదు. లాటరీ తగిలినట్టు రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రి పదవి దక్కిందని బిఆర్ఎస్ చేస్తున్న ముఖ్యంగా కెటిఆర్ చేస్తున్న ఆరోపణఅలను వీరు కూడా భావిస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఎవ్వరినీ నొప్పించకుండా వెళుతోంది. అందుకే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంది. అయితే, రేవంత్‌రెడ్డి మాత్రం వ్యూహాత్మకంగా పార్టీలో, ప్రభుత్వంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటూ, అగ్ర నాయకకతంవ ముందు మార్కులు కొట్టేస్తున్నారు. సందర్భం వచ్చినప్పుడు తనకున్న పట్టు ఏమిటో నిరూపించుకుంటున్నారు. మునిసిపల్ ఎన్నికల్లో మంత్రులందరికీ జిల్లాల వారీగా బాధ్యతలు అప్పగించి సమన్వయం చేసుకొని సత్ఫలితాలను సాధించారు. దాదాపు అన్ని జిల్లాల్లోనూ మంచి ఫలితాలను సాధించేలా రేవంత్‌రెడ్డి వ్యూహ రచన చేశారు. తనకంటే ఎంతో మంది సీనియర్లున్న కాంగ్రెస్‌ను ఏక తాటిపై నడిపించడంలోనూ రేవంత్‌రెడ్డి కృతకృత్యులయ్యారు. కాంగ్రెస్ సీనియర్లు కూడా తన నాయకత్వాన్ని అంగీకరించక తప్పని పరిస్థితిని కల్పిస్తూ వస్తున్నారు. రాజకీయాల్లో పార్టీలకైనా, నాయకులకైనా ఎన్నికల ఫలితాలే గీటురాయి. మొన్న పంచాయతీ ఎన్నికలు, నిన్న మునిసిపల్ ఎన్నికల్లో 60 శాతంపైగా స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా తన నాయకత్వ విషయంలో ఎదురవుతున్న ఆటంకాలను ఆయన అధిగమిస్తూ వచ్చారు. ఈ ఫలితాలతో పాటు తెలంగాణలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు ముఖ్యమంత్రిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నట్టుగా ఉంది. తాజాగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం కూడా రేవంత్ భుజం తట్టి ప్రోత్సహించింది. శహభాష్ అంటూ పొగిడింది. ఇలాగే నడవండి అంటూ అందరినీ కలిపి సూచించింది. అయితే ఇవొక్కటే రేపటి గెలుపునకు బాటలు వేయవు. గుణాతమక మార్పులు రావాలి. చిన్నచిన్న సమస్యలను కూడా పరిష్కరించడం లేదు. మంత్రులు వసూల్ రాజాలుగా మారారని పుంఖానుపుంఖానుగా ఆరోపణలు వస్తున్నాయి. పర్సంటేజీలకు అలవాటు పడ్డారని అంటున్నారు. ప్రభుత్వంలో సమన్వయం, జవాబుదారీతనం పెంపొందించాలి. అదే సమయంలో ప్రభుత్వంలో వివిధ స్థాయిల్లో అవినీతి పెచ్చరిల్లుతోంది. ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతిని తగ్గించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. ఈ అంశంపై కూడా ముఖ్యమంత్రి దృష్టి సారించాలి. ఉద్యోగుల్లో లంచావతారాలు పెరిగాయి. విద్యుత్ శాఖలో ఏకబిగిన ఓ 9మందిని సస్పెండ్ చేశారు. రోజుకోచోట్ ఎక్కడో ఒక ఉద్యోగి లంచం తీసుకుంటూ పట్టుబడుతున్నాడు. ఈ సమస్య పోవాలి. గంజాయి బ్యాచ్‌లను నిరోధించాలి. అయితే ఇల్లు అలకగానే పండుగ కాదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించినంత మాత్రాన సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని భావించడానికి లేదు. ఈ ఫలితాలు ప్రభుత్వంలో, పార్టీలో రేవంత్‌రెడ్డి స్థానం మరింత పటిష్ఠమవడానికి మాత్రమే ఉపయోగపడతాయి. సార్వత్రిక ఎన్నికలకు ఇంకో మూడేళ్ల వ్యవధి ఉంది.

# ఈ యుద్ధంతో ఆర్థిక సంక్షోభం తప్పదా?

**వరుస యుద్దాలు ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్తను అతలాకుతలం చేస్తున్నాయి. భారత్ లాంటి పేదదేశం మరింత కుంగిపోయేలా చేస్తోంది. కరోనాతో మొదలైన దాడి ఇప్పుడు గల్ఫ్ యుద్ధంతో తారాస్థాయికి చేరుకుంది. ఇరాన్పై ఇజ్రాయిల్, అమెరికాల దాడితో చమురుత సంక్షోభంతో దారుణ పరిస్థితి మొదలు కానుంది. ఇది తరవాత క్రమంగా నిత్యాసవరాలు, కూరగాయలు, మందులపై పడనుంది.**

అన్నింటికీ మూలం చమురు కనుక ఈ యుద్ధంతో చమురు సంక్షోభం తప్పేలా లేదు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడి భారత ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా ప్రభావితం చేయనుంది. ఈ యుద్ధంతో చమురు ధరలు కొండెక్కి.. వాణిజ్య లోటు, ద్రవ్యోల్బణం భారీగా పెరిగే ప్రమాదం ఉందన్న ఆందోళన కలుగుతోంది. భారత ఆర్థిక వ్యవస్థపై ఈ యుద్ధ ప్రభావం తోణమే ప్రారంభమవుతుందని పలువురు నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా ఈ సెగ సామాన్యులకు కూడా త్వరగానే తగలబోతోంది. హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో ఎగుమతులు, దిగుమతులు నిలిచిపోయాయి. హోర్ముజ్ జలసంధిని మూసివేయడం ద్వారా సరుకు రవాణా ఆగిపోవడం ఖాయం అయ్యింది. ఏతావాతా అది మన జేబులు చల్లుపెట్టడం, ధరలపై ప్రభావం చూపడం తద్వారా మన వంటింటికి కూడా తీవ్ర ఇబ్బందులను కలిగిస్తుందనడంలో సందేహం లేదు. మనకు అవసరమైన సోయా, సన్ ప్లవర్ వంటి వంట నూనెలు, పప్పు దినుసులను ఇతర దేశాల నుంచి భారీగా దిగుమతి చేసుకుంటున్నాం. అర్జెంటీనా, బ్రెజిల్, అమెరికా నుంచి సోయా ఆయిల్, ఉక్రెయిన్, రష్యాల నుంచి సన్ ప్లవర్ ఆయిల్ దిగుమతవుతున్నాయి .వంట నూనెలను తీసుకొచ్చే నౌకలు సూయజ్ కెనాల్, హోర్ముజ్ జలసంధి మీదగా రావాలి. ఇరాన్ ఇప్పటికే హోర్ముజ్ జలసంధిని మూసి వేసింది. దీంతో వీటిని తీసుకొచ్చే నౌకలు మరింత దూరం ప్రయాణించి మన రేవులకు చేరాలి. దీంతో రవాణా ఖర్చులు భారీగా పెరిగి ధరల పెరుగుదల మీద తీవ్ర ప్రభావం పడనుంది. అలాగే ముడిచమురు దిగుమతుల ప్రభావం వల్ల వంట గ్యాస్ ధరలు కూడా భారీగా పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. మనదేశం ప్రతి ఏటా 5-6 మిలియన్ టన్నుల మేర కందిపప్పు, పెసరపప్పు వంటి పప్పు ధాన్యాలను మయన్మార్, కెనడా, ఆఫ్రికా నుంచి దిగుమతి చేసుకుంటోంది. నిజానికి మనదేశంలో పప్పు దినుసులు విపరీతంగా పండుతున్నా ఎందుకనో దిగుమతులు చేస్తున్నాం. వీటిని దేశీయంగా పండిస్తున్నా ధరలు రావడం లేదు. రైతులను ప్రోత్సహించడం లేదు. కందులు, సోయా అమ్ముకోలేక ఏటా రైతులు నానా యాతన పడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ఈ సందర్భంగా అయినా దేశీయ పంటలను ప్రోత్సహిస్తే మంచిది. పప్పులు, నూనె ధాన్యాలకు మన నేలలు అనుకూలం. ఇకపోతే ఇరాన్ ఆంక్షలతో హోర్ముజ్ జలసంధి స్థంభించిన కారణంగా వీటిని తీసుకొచ్చే నౌకలు కూడా మరో మార్గంలో ఎక్కువ దూరం ప్రయాణించాల్సి ఉంటుంది. ఫలితంగా రవాణా ఖర్చులు, బీమా ఖర్చులు భారీగా పెరిగి వాటి ప్రభావం రిటైల్ కొనుగోలుదారులపై పడుతుంది. అలాగే మనం వాడే జీడిపప్పు, పిస్తా, ఎండు ద్రాక్ష, ఆప్రికాట్ వంటి డ్రైఫ్రూట్స్, నట్స్ ధరలు కూడా భారీగా పెరిగే ప్రమాదముంది. వీటిని ఎక్కువగా ఇరాన్, అఫ్గానిస్థాన్ నుంచే దిగుమతి చేసుకుంటున్నాం. ఇరాన్ యుద్ధంలో తలమునకలై ఉంది. మరోవైపు అఫ్గనిస్థాన్ కూడా పాకిస్థాన్‌తో తలపడుతోంది. ఈ నేపథ్యంలో వీటి దిగుమతులు కూడా ప్రభావితమవుతాయి. హోర్ముజ్ జలసంధిపై ఆంక్షలు తొలగితే కొంత ఊపిరిపీల్చుకోగలుగుతారు. నిజానికి దేశంలో పంటలు పండుతున్నా దిగుమతులు విపరీతంగా చేసుకుం టున్నాం. దిగుమతులపై ఆంక్షలు విధిస్తే దేశీయంగా మన ఉప్పులు, పప్పులు కొనుగోలు చేసుకోవచ్చు. రైతులను ఈ దిశగా ప్రోత్సహించే చర్యలు కరువయ్యాయి. దిగుమతుల దాడుల కారణంగానే ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలతో పాటు భారత్‌నూ పేదరికం పట్టి పీడిస్తోంది. 147కోట్ల దేశ జనాభాలో నేటికీ 28 శాతం మంది పేదరికంలోనే మగ్గుతున్నారని ఇటీవలి అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత్ పేద దేశం కాదని, భారతీయులే పేదవారనే అభిప్రాయం ఉంది. పాలకుల దృష్టి లోప కారణంగా మనదేశంలో పేదలు ఎదగడం లేదు. నిత్యావసరాలు వారికి అందడం లేదు. ఔషధాల ధరలు విపరీతంగా పెరిగాయి. విద్య, వైద్యం అందకుండా పోతోంది. వీటి గురించి పాలకులు ఆలోచన చేయడం లేదు. ఇప్పుడు యుద్ధం పుణ్యమా అని అన్న రకాల వస్తువుల ధరలు పెరగడం ఖాయంగా కనిపిస్తోంది. డబ్బున్న పాలకులు ఉండడం వల్ల వారికి పేదరికం అర్థం కావడం లేదు. పేదరికం సామాజిక రుగ్మతగా గుర్తించడం లేదు. ఆకలి, జీవన ఒత్తిళ్లు ఒక కుటుంబాన్ని ఎలా నిస్తేజంగా మార్చుతాయో, నిశ్శబ్దంగా వారి ప్రాణాలనే ఎలా మింగేస్తున్నాయో ఆయా సందర్భాల్లో జరుగుతున్న అనేకానేక ఆత్మహత్యలు ధృవీకరిస్తున్నాయి. బ్రిటిష్ పాలన నాటికంటే ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరిగాయని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. దేశ సంపదలో సగానికి పైగా సంపద కేవలం 10శాతం మంది కుబేరుల దగ్గర పోగయ్యింది. మోడీ పాలనలో రూపాయి విలువ చరిత్రలో కనివిని ఎరుగనంత పతనావస్థకు దిగజారింది. పేదలు మరింత పేదలుగా కావడానికి, మధ్య తరగతి వర్గం పేదరికంలోకి జారిపోవడానికి ప్రధానకారణం వ్యవసాయ క్షీణత, నిరుద్యోగం, విద్య, వైద్యం అత్యంత ఖరీదైనవిగా మారడం అని నిపుణులు చెబుతున్నారు. ఈ దశలో మనం సంస్కరణలకు దిగాలి. ఆహారా ధాన్యాల దిగుమతులను తగ్గించుకోవాలి.



# అనిశ్చితిలో ఇరాన్ భవితవ్యం

అమెరికా యుద్ధ దాహానికి ప్రపంచం వణుకుతోంది. బడిత ఉన్నోడిదే బర్రె అన్నచందంగా అమెరికా తన ఆయుధాలతో ప్రపంచాన్ని బెదిరిస్తోంది. దారికి రాని వారిపై దాడికి తెగిస్తోంది. మొన్న వెనిజువెలా, ఇప్పుడు ఇరాన్ దేశాలు దెబ్బతిన్నాయి. ప్రపంచ దేశాల్లో అస్థిరతను సృష్టించడం, తమ దారికి తెచ్చుకో వడం అలవాటుగా చేసుకుంది. ఆయుధాలు లేదా, సుంకాలతో బెదరిస్తోంది. భారత్‌ను కూడా ఇదే తరహాలో ఇబ్బందులు పెడుతోంది. తాజా యుద్ధంతో భారత్ తన వ్యూహాలను మార్చుకోవాలి. స్వతహాగా ఆలోచన చేయాలి. గతంలో ఇరాక్‌ను ధ్వంసం చేసిన అమెరికా ఇప్పుడు ఇరాన్‌ను తుదముట్టిం చింది. రేపు ఎవరన్న ప్రశ్న ఉదయిస్తోంది. ఇది నయా నియంతల కాలంగా మారింది. ఓ వైపు అమెరికా, మరోవైపు ఇజ్రాయిల్ కలసి ఆడుతున్న యుద్ధంలో ప్రపంచ దేశాలకు వణుకు పుట్టేలా ఉంది. అయితే ఇరాన్ కూడా ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా హమాస్, హిజ్బుల్ సంస్థలను ప్రోత్సహించి ఇజ్రాయిల్ పతనాన్ని కోరుకుంది. ఇరాన్‌ను అభివృద్ధి చేసుకునే పనిని వదిలి ఇజ్రయిల్‌తో పంతం పెట్టుకుంది. అణు కార్యక్రమాలను విస్తరించుకుంది. అదే ఇప్పుడు ఖమేనీ పతనానికి దారితీసింది. దశాబ్దాల పాటు తిరుగులేని రీతిలో ఇరాన్‌ను శాసించిన అగ్ర నాయకుడు ఖమేనీ..ప్రత్యర్థి దాడిలో సులువుగా ప్రాణాలు కోల్పోవడం ఆశ్చర్యపరయడం లేదు. ఎందుకంటే కొన్ని నెలలుగా ఖమేనీ కదలికలపై దృష్టి పెట్టిన అమెరికా, ఇజ్రాయెల్ మట్టుపెట్ట గలిగాయి. ఆధునిక సాంకేతికతో ఖమేని ప్రాంతాన్ని గుర్తించి దాడి చేసారు. అమెరికా దాడులు దాదాపు ఖాయమని కొద్ది రోజులుగా స్పష్టమవుతున్నా ఆయనను సురక్షితంగా ఉంచడంలో అక్కడి అధికార యంత్రాంగం పూర్తిగా విఫలం అయ్యింది. అమెరికా అందించిన రహస్య సమాచారం ఆధారంగా ఇజ్రాయెల్.. శనివారం మెరుపు వేగంతో స్పందించి దాడికి దిగడంతో తప్పించుకోవడానికి ఖమేనీకి అవకాశం దక్కలేదు. తమ అణు కేంద్రాలను తొలుత లక్ష్యంగా చేసుకోవచ్చని ఇరాన్ నిఘా వర్గాలు భావించాయి. కానీ తొలి దాడి నేరుగా ఖమేనీపైనే జరుగుతుందని ఊహించలేకపోయాయి. ఈ క్రమంలో ఇరాన్ భవితవ్యం ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికైనా ఇరాన్ తన ఛాందసవాద పంథాను వీడాలి. ఉగ్రవాదులను ప్రోత్సహించి, ఇతర దేశాలపై పురిగొల్పే విధానాల నుంచి తప్పుకోవాలి. ప్రజలంతా ఎవరికి తోచినట్లు వారు బతికేలా చేసుకోవాలి. పాకిస్తాన్ కూడా ఇలాగే ఉగ్రవాదులను ఎగదోస్తూ వచ్చింది. చివరకు సహనం నశించిన భారత్ ఆపరేషన్ సిందూర్‌తో దాడులు చేసింది. అయితే చావుతప్పి కన్ను లొట్టపోయి నట్లుగా ఇప్పుడు పాక్ పరిస్థితి మారింది. అఫ్గాన్తోఓ కయ్యానికి దిగింది. ఇది దేశాన్ని అతలాకుతలం చేస్తుందన్న విషయం గుర్తించడం లేదు. ఇక ఇరాన్ కూడా ఛాందసవాద భావాలతో రగిలిపోతోంది. ఖమేనీ రాకతో ఇరాన్ మళ్లీ మతఛాందసవాదంలోకి నెట్టబడింది. అక్కడ ప్రజలు ఇటీవలే ఖమేనీ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. ప్రభుత్వ దాడుల్లో వేలాదిమంది హతం అయ్యారు. అంతర్గతంగా కూడా ఇరాన్ నాయకత్వం ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో అమెరికా కూడా పాచిక వేసి ఖమేనీని మట్టు పెట్టింది. గత ఏడాది ఇరాన్‌లోని అణు స్థావరాలపై దాడికి సన్నద్ధమవుతున్న తరుణంలోనే.. ఖమేనీ ఎక్కడ దాగున్నారో తమకు తెలుసని, కావాలనుకుంటే ఆయనను చంపగలిగి ఉండేవారమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. నాటి నుంచి ఈ పటిష్ట నిఘా నెట్‌వర్క్‌ను అమెరికా గూఢచర్య సంస్థ సీఐఏ కొనసాగించింది. గత ఏడాది 12 రోజుల యుద్ధం సమయంలోనే ఖమేనీ, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ దళం మధ్య కమ్యూనికేషన్ సాగుతున్న తీరు, అత్యవసర సమయాల్లో వారు చేపడుతున్న చర్యల గురించి మరింత ఎక్కువగా తెలుసుకుంది. ఆ సమాచారం ఆధారంగా తన నిఘా సామర్థ్యానికి సీఐఏ పదును పెట్టింది. తద్వారా.. ఖమేనీ కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలించడం, తదుపరి అడుగుల గురించి మరింత కచ్చితత్వంతో అంచనాలు వేయగలిగే సత్తాను సాధించింది. ఖమేనీ కదలికలపై అత్యంత విశ్వసనీయ సమాచారాన్ని సీఐఏ.. ఇజ్రాయెల్‌తో పంచుకుంది. ఆ వెంటనే ఇంటెలిజెన్స్, సైనిక ప్రణాళికపై కసరత్తు మొదలైంది. ఖమేనీ భేటీ శనివారం సాయంత్రం ఉండొచ్చని తొలుత అమెరికా, ఇజ్రాయెల్ దళాలు భావించాయి. అయితే ఆ సమావేశం ఉదయమే జరుగుతున్నట్లు చివరి నిమిషంలో ఇజ్రాయెల్ నిఘా అధికారులకు సమాచారం అందింది. దీంతో శనివారం ఉదయమే టెహ్రాన్‌పై విరుచుకుపడాలని నిర్ణయించు కున్నారు. ఖమేనీపై దాడితో యుద్దాన్ని ప్రారంభించాలని తీర్మానించుకున్నారు. పోరు మొదలయ్యాక ఆయన బంకర్‌లో తలదాచుకోవచ్చన్న భావనకు అమెరికా, ఇజ్రాయెల్‌లు వచ్చాయి. ఆ సమయంలో ఇరాన్ జాతీయ భద్రతా అధికారులు ఒక భవనంలో.. ఖమేనీ మరో భవనంలో ఉన్నారు. అయినా ఇరాన్ సుప్రీం నేత నిర్దిష్ట ప్రదేశాన్ని గుర్తించిన జెట్‌లు అత్యంత కచ్చితత్వంతో దాడులు చేశాయి. ఖమేనీ ప్రాంగణం ధ్వంసమైనట్లు ఉపగ్రహ చిత్రాలు నిర్ధారించాయి. దానిపై 30 బాంబులను ప్రయోగించి నట్లు తెలుస్తోంది. ఖమేనీపై దాడికి శక్తిమంతమైన 'బంకర్ బస్టర్' బాంబులను కూడా వాడినట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పుడు భవిష్యత్ ఏంటన్నది ఇరాన్ ఆలోచించాలి. ఇరాక్ పతనమైనట్లే ఇరాన్ కూడా పతనమవుతుందా లేక లేచి నిలబడుతుందా అన్నది చూడాలి. ఆయుధ పోటీలో ఇప్పుడు ఈ యుద్ధం పరాకష్టగా చూడాలి. ఇరాన్ ప్రజలను ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలన్న ఆలోన తదుపరి నాయకత్వం చేయాలి. ప్రపంచ దేశాల్తో తనకుంటూ స్థానాన్ని పదిలం చేసుకోవాలి. ఎందుకంటే ఆయతుల్లా అలీ ఖమేనీ మరణం ఇరాన్‌కు భారీ దెబ్బ! 37 ఏళ్లుగా దేశాన్ని పాలిస్తున్న ఆయన సేవలను కోల్పోవడంతో టెహ్రాన్ ప్రస్తుతం కొంత ఉక్కిరిబిక్కిరి అవుతుందనడంలో సందేహం లేదు. అయితే- ఖమేనీ కన్నుమూసినంత మాత్రాన.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆశిస్తున్నట్లుగా ఇరాన్‌లో ఇప్పటికిప్పుడు అధికార మార్పిడి జరిగే అవకాశాలు మాత్రం లేవు! సుప్రీం లీడర్ లేకపోయినా పాలనా వ్యవహారాలు సజావుగా సాగేందుకు అవసరమైన వ్యవస్థ అందుబాటులో ఉండటం, కొత్త పాలకుడి నియామకానికి స్పష్టమైన మార్గనిర్దేశకాలు ఉండటమే అందుకు కారణం.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.